# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 244 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 25 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-


## అందర్నీ మోసం చేసిన జగన్‌ను సాగనంపాల్సిందే..



**నెల్లిమర్ల విశ్వం వాయిస్ న్యూస్ :**
ప్రతి ఒక్కరినీ మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే తనకు గానీ, చంద్రబాబుకు గానీ, ఏ రాజకీయనాయకుడికి గానీ ఏమీ జరగదు, కానీ ప్రజలకు నష్టం కలుగుతుంటే, అన్ని వర్గాలవారు నలిగిపోతుంటే చూడలేక పొత్తు కుదుర్చుకున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి-ప్రజాగళం ఉమ్మడి ప్రచార సభకు చంద్రబాబుతో కలిసిన హాజరైన పవన్ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు జగన్ సైకో పాత్ మాత్రమే కాదు సోషియో పాత్ కూడా%ౌ% ఎవరు నవ్వినా, ఎవరు తెల్ల దుస్తులు వేసుకున్నా, ఎవరు సంతోషంగా ఉన్నా చూడలేడు అంటూ విమర్శించారు. . తనకు వైసీపీ వ్యతిరేక ఓటు చీలడం ఇష్టం లేదని, తానేమీ సరదాకు ఈ మాట అనడం లేదని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి, ఇక్కడ పరిశ్రమలు రావాలి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావాలి అనే బలమైన సంకల్పంతో పొత్తు కుదుర్చుకున్నాం అని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోక

వివరాలు 2లో..

## చంద్రబాబులా.. మోసపు వాగ్దానాలు చేయను



- మరో మోసానికి మూడు పార్టీల కూటమి సిద్ధం
- అమలు చేసే హామీలనే మేనిఫెస్టోలో పెడతాం
- 'మేమంతా సిద్ధం' ముగింపు సభలో ముఖ్యమంత్రి జగన్

**శ్రీకాకుళం విశ్వం వాయిస్ న్యూస్ :**
చంద్రబాబు మాదిరిగా తాను మోసపు వాగ్దానాలు చేయనని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసగించేందుకు మూడు పార్టీల కూటమి మరోసారి సిద్ధమవుతోందని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం అక్కవరంలో బుధవారం నిర్వహించిన 'మేమంతా సిద్ధం' ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. 2014 ఎన్నికల్లో ఇదే చంద్రబాబు%ౌ% బిజెపి, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకుని అనేక హామీలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారని, ఐదేళ్ల పాలనలో ఒక్క వాగ్దానాన్నీ అమలు

వివరాలు 2లో..

## ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా విశ్వజిత్, విజయవాడ సీపీగా రామక్రిష్ణ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా 1994 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ కుమార్ విశ్వజిత్, విజయవాడ పోలీస్ కమిషనర్‌గా పీహెచ్‌డీ రామక్రిష్ణను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం నిన్న బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. వీరి స్థానాల్లో వేరే అధికారులను నియమించేందుకు వీలుగా... ఒక్కో పోస్టుకు ముగ్గురేసి ఐపీఎస్ అధికారుల పేర్లతో బుధవారం మధ్యాహ్నం 3 గంటల్లోగా ప్యానల్ సమర్పించాలని సీఎస్ జవహర్‌రెడ్డికి ఆదేశాలు జారీచేసింది. నిఘా విభాగాధిపతి పోస్టు కోసం అదనపు డీజీ, అంతకంటే ఎక్కువ హెూదా కలిగిన అధికారుల వివరాల్నే పంపాలని పేర్కొంది. రాష్ట్రప్రభుత్వం పంపిన ప్యానెల్‌ను పరిశీలించిన అనంతరం ఈసీ తుది నిర్ణయం తీసుకుంది. కొత్తగా నియమితులైన అధికారులు గురువారం

వివరాలు 2లో..

## ఆడబిడ్డలను సొంతకాళ్ళపై నిలబెట్టాలన్నదే నా ధ్యేయం

- నేనెప్పుడూ మహిళల పక్షపాతినే
- నాకు కూతుర్లు లేరు...మీరే నా ఇంటి ఆడబిడ్డలు..అక్కచెల్లెమ్మలు
- పెద్దకొడుకలా ప్రతి కుటుంబానికి సేవ చేస్తా
- జగన్ పాలనలో పంచదార కూడా చేదయ్యింది
- మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు
- జగన్ సృష్టించిన సంక్షోభాన్ని సంపద సృష్టితో అధికమిస్తాం
- శ్రీకాకుళం మహిళా సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**శ్రీకాకుళం, విశ్వం వాయిస్ న్యూస్ :**
తనకు సొంత ఆడబిడ్డలు లేరని రాష్ట్రంలోని మహిళలే తన ఇంటి ఆడబిడ్డలు..అక్కచెల్లెమ్మలు అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఆడబిడ్డను సొంతకాళ్లపై నిలబెట్టాలన్నదే తన ధ్యేయమన్నారు. ఎప్పుడూ మహిళల పక్షపాతిగానే ఉంటానని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో బుధవారం నిర్వహించిన మహిళా సదస్సులో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.... "ధర్మాన ప్రసాదరావు పేరులోనే అధర్మం ఉంది. ఇచ్చిన మాట మీద నిలబడని వ్యక్తి. టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేసిన రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ను గెలిపించాలి. ఇక్కడున్న ఆడబిడ్డలను చూస్తుంటే పాత రోజులు గుర్తుకొస్తున్నాయి.

**మీ సాధికారతే నా ధ్యేయం**

నేనెప్పుడూ కూడా మహిళా పక్షపాతినే . టీడీపీ

వివరాలు 2లో..

## టీడీపీ అధినేతపై ఏపీ సీఈవో మీనా సీరియస్..

### కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల ప్రధానాధికారి మీనా సీరియస్ అయ్యారు. నోటీసులకు చంద్రబాబు ఇచ్చిన సమాధానంపై సంతృప్తి చెందని సీఈవో.. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.
టీడీపీ అధినేత చంద్రబాబుపై చర్యలకు సిఫార్సు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఏపీ సీఈవో మీనా లేఖ రాశారు. బహిరంగ సభల్లో సీఎం జగన్‌పై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఏపీ సీఈవో మీనాకు వైసీపీ 18 సార్లు ఫిర్యాదు చేసింది. వైసీపీ ఇచ్చిన వీడియో


వివరాలు 2లో..

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ బ్యూరో :**తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలే హవా కొనసాగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,78,723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 2,87,261 (60.01 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 48,310 మంది పరీక్ష రాస్తే, 24,432 (50.57 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరు

వివరాలు 2లో..



## రెండో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం!

### 89 స్థానాల్లో రేపే పోలింగ్

**న్యూఢిల్లీ : విశ్వం వాయిస్ న్యూస్ :**
13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా 89 స్థానాల్లో శుక్రవారం రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అత్యంత ఉద్ధృతంగా హెూరాహెూరీగా సాగిన ఎన్నికల ప్రచారానికి బుధవారం సాయంత్రం 5గంటలతో తెరపడింది. కేరళలోని

వివరాలు 2లో..



## కేసీఆర్ బస్సుయాత్ర డైరీలో తొలిపేజీ

- పగబట్టిన సర్కారు.. ఎగబెట్టిన సిత్రాలు
- నిరుడు ధాన్యసిరులు.. నేడు కన్నీటి సుడులు
- ఆగమైన రైతుకు ఆదెరువు కేసీఆర్

**హైదనాబాద్ విశ్వం వాయిస్ న్యూస్ :**
పదేండ్ల కింద ఫ్లోరైడ్‌బండతో నడుములొంగిన నల్లగొండ పదేండ్ల తరువాత లేచి నిలబడింది. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఒక్క పంటకే గగనమైన చోట రెండు పంటలకు పుష్కలమైన నీళ్లు. ఎస్సారెస్పీ కాలువల్లో కాళేశ్వరం ఉప్పొంగితే ఆరేడేండ్లు ఉమ్మడి కరీంనగర్ మీదుగా ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో

వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## ఆదుకునే తీరిదేనా?

కరువు కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్న కర్ణాటకను ఆదుకునేందుకు ఉదారంగా ముందుకు రావాల్సింది పోయి, కరువు నిధులను బిగబట్టుకు కూర్చొన్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వ తీరు గర్హనీయం. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరికి ఇది పరాకాష్ట.

గత 122 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 73 శాతం వర్షపాత లోటు గత ఏడాది చోటుచేసుకోవడం, ఎనిమిదేళ్లుగా వెంటాడుతున్న వర్షాభావం, పాలకుల నిర్లక్ష్యం వెరసి కర్ణాటకను తీవ్ర దుర్భిక్షంలోకి నెట్టాయి. గత ఏడాది 236 మండలాలకుగాను 223 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారంటేనే దీని తీవ్రత అర్థమవుతుంది. కోటీ 18 లక్షల 62 వేల ఎకరాల్లో పొలాలు నెర్రెలివ్వడంతో రూ.35,162 కోట్ల మేర పంటనష్టం వాటిల్లింది. జాతీయ విపత్తు సహాయక నిధి (ఎన్‌డిఆర్‌ఎఫ్) కింద రూ.18,171 కోట్లు సహాయం చేయాలని కర్ణాటక ప్రభుత్వం కోరితే,, కరువు బృందాల యాత్రలు, కమిటీల నివేదికల పేరుతో కాలయాపన చేయడం తప్ప కేంద్రం చిల్లి గవ్వ కూడా విదల్చలేదు. ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ (ఐఎంసిటి) రాష్ట్రాన్ని సందర్శించి, కరువును అంచనా వేసి నింపాదిగా నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక పై కేంద్రం వెంటనే కదిలిందా అంటే అదీ లేదు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే. కరువు నిధులు కేంద్రం దయాదాక్షిణ్యాలతో ఇచ్చే భిక్ష కాదు. రాష్ట్రాల హక్కు. భారత రాజ్యాంగంలోని 14, 21 అధికరణల ప్రకారం పౌరులకు హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కుల్లో భాగంగానే దీనిని చూడాలి. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న వాదన సహేతుకమైనదనడంలో ఎలాంటి సందేహం లేదు. రాష్ట్ర రాజధాని బెంగళూరుతో సహ రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు గుక్కెడు నీటి కోసం కటకటలాడుతున్నాయి. నిధుల కోసం కర్ణాటక అభ్యర్థించి అయిదు మాసాలైనా కేంద్రం నుంచి కించిత్ కూడా స్పందన లేదు. వేరే గత్యంతరం లేని స్థితిలోనే కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఇంతకాలం దీనిని పట్టించుకోనివారు వారం రోజులు గడువు ఇవ్వండి పరిష్కరించేస్తామని కోర్టుకు చెప్పడం వింతగా ఉంది. ఫెడరల్ వ్యవస్థలో తలెత్తే వివాదాలన సామరస్యంగా పరిష్కరించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానంచే మరో సారి చెప్పించుకునే పరిస్థితి ఎందుకొచ్చింది? దీనికి మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. కేంద్రం నిధులివ్వడం లేదు కాబట్టి తానేమి చేయలేనని చేతులెత్తేయడం కాకుండా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి కరువు పీడిత ప్రాంత ప్రజలను ఆదుకోడానికి సిద్ధరామయ్య ప్రభుత్వం సత్వరమే కదలాలి.


గత డిసెంబర్‌లో వరదలు ముంచెత్తడంతో తమిళనాడు తీవ్రంగా నష్టపోయింది. జాతీయ విపత్తుగా ప్రకటించి, రూ.7,033 కోట్లు మధ్యంతర నిధులు, రూ.12,659 కోట్లు శాశ్వత సహాయ నిధిని విడుదల చేయాలని తమిళనాడు ప్రభుత్వం కోరినప్పుడు కూడా కేంద్రం ఇదే విధమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను శత్రువులుగా చూసే దోరణి కర్ణాటక, తమిళనాడు, కేరళ సహా అనేక రాష్ట్రాల విషయంలో కళ్లకు కడుతోంది. కేంద్ర ప్రభుత్వ ఈ ధోరణి సమాఖ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు.

రాజ్యాంగంలోని ఒకటవ అధికరణలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని చెప్పడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలంగా ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు కోరుకున్నారు. కానీ, దీనికి భిన్నంగా మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ చేష్టలు ఉన్నాయి. పన్నుల పంపిణీ మొదలు, గ్రాంట్ %-% ఇన్ -ఎయిడ్, కరువు సహాయం, నీటి వనరుల ప్రాజెక్టులకు అనుమతులు దాకా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం అంతులేని వివక్షను ప్రదర్శిస్తోంది. పన్నుల ఆదాయంలో ఉత్తర ప్రదేశ్‌కు వందకు 46 శాతం ఇస్తున్న కేంద్రం, కేరళకు 21 శాతం, కర్ణాటకకు 13 శాతం మాత్రమే ఇస్తున్నది. 15వ ఫైనాన్స్ కమిషన్ పన్ను బదలాయింపు ఫార్ములాను మార్పు చేయడం వల్ల కేరళ, కర్ణాటక సహా చాలా రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఒకే దేశం %-% ఒకే పన్ను పేరుతో తీసుకొచ్చిన 'జిఎస్‌టి' వల్ల రాష్ట్రాలు రూ.3 లక్షల కోట్లు మేర నష్టపోయాయి. ఒక్క మన రాష్ట్రమే రూ.30 వేల కోట్లు దాకా నష్టపోయింది. కేంద్ర %-% రాష్ట్ర సంబంధాల సమతుల్యతను దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆ రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆందోళనకు దిగాల్సివచ్చింది. ఆర్థిక వనరుల విషయంలో రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం, సమాఖ్య వ్యవస్థకు వాటిల్లుతున్న ప్రమాదంపై చర్చను అది లేవనెత్తింది. సరిగ్గా ఆ సమయంలోనే కర్ణాటక సిఎం సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఢిల్లీ వేదికగా ఆందోళన చేపట్టింది. బలమైన కేంద్రం, బలహీనమైన రాష్ట్రాలు ఇదే సంఘ్‌పరివార్ విధానం. అంతిమంగా ఇది నియంతృత్వానికి దారితీసే ప్రమాదముంది..దీనికి బ్రేక్ వేయాలంటే ఓటుతో మోడీ ప్రభుత్వంపై వేటు వేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## పింఛన్లు ఇంటివద్దే ఇచ్చేలా ఆదేశించండి.. ఈసీకి చంద్రబాబు లేఖ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
పింఛన్‌దారులకు మే నెల పింఛను వారి ఇంటి వద్దే ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి తెదేపా అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చంద్రబాబు రాసిన లేఖను ఆ పార్టీ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏర్పాట్లు చేసినట్లు కనిపించలేదని లేఖలో పేర్కొన్నారు. "ఏప్రిల్ నెలలో ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను అడ్డుపెట్టుకొని పింఛన్ దారులను జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. పింఛను పంపిణీకి సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో దాదాపు 33 మంది వృద్ధులు ఎండవేడి తట్టుకోలేక మృతి చెందారు. వైకాపా దుర్మార్గపు ఆలోచనలతో, రాజకీయ ప్రయోజనాల కోసం వారి జీవితాలతో ఆడుకోవడం సరికాదు. జవహర్‌రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉండి.. జగన్ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చే విధంగా వ్యవహరిస్తున్నారు"అని లేఖలో పేర్కొన్నారు. "మే నెల పింఛన్ పంపిణీకి ఇంకా ఐదు రోజులే సమయం ఉంది. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందును ఇంటింటికీ పింఛను పంపిణీని రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. ఇంటి వద్దనే పింఛను పంపిణీ జరుగుతుందున్న సమాచారాన్ని లబ్ధిదారులకు చేరవేయాలని కోరారు. పింఛన్లు ఇవ్వకుండా ఈ అంశాన్ని ప్రతిపక్షాలపై నెట్టాలని చూస్తున్నారు. 62వేల మంది వాలంటీర్లతో రాజీనామా చేయించి.. ఇప్పుడు వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించేందుకు వైకాపా కుట్ర పన్నుతోంది. ఈసీకి ఉన్న అపరిమిత అధికారాలను ఉపయోగించి.. వాలంటీర్లుగా చేసిన వారు పోలింగ్ ఏజెంట్లుగా ఉండకుండా ఆదేశాలు ఇవ్వాలి"అని ఈసీని కోరారు.

## అందర్ని మోసం చేసిన జగన్‌ను సాగనంపాల్సిందే..

రాగానే నెల్లిమర్ల జూట్ మిల్ తిరిగి తెరిపిస్తామని హామీ ఇచ్చారు. "నాడు రామతీర్థం క్షేత్రంలో రాముడి తలను తీసేయడం చూశాక ఎంతో బాధ కలిగింది. ఏ దేవుడైనా కానీ, ఏ మందిరం అయినా కానీ%ా% ఈ రోజుకీ ఒక్క చర్య కూడా తీసుకోలేదు. మనంలో మనం కొట్టుకోవాలి, మత కలహాలు రావాలి%ా% అప్పుడు తాను అధికారంలో ఉండొచ్చు%ా% ఇది పోవాలి అంటే శాంతిభద్రతను కట్టుదిట్టంగా అమలు చేసే ప్రభుత్వం కావాలి. గత టీడీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై ఒక్క ఘటన కూడా జరగలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక 240 పైచిలుకు దుర్ఘటనలు జరిగాయి. ఎన్డీయే ప్రభుత్వం బలమైన లా అండ్ ఆర్డర్ ను తీసుకువస్తుంది. చంద్రబాబు నాడు ఏ ప్రదేశంలో ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశారో, అదే ప్రాంతంలో మళ్లీ శంకుస్థాపన చేసి భూముల రేట్లు పెంచారు. కానీ భూమి మిగల్లేదు, డబ్బులు రాలేదు. నాడు అమరావతికి 35 వేల ఎకరాలు కాదు 55 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి ఇవాళ మూడు రాజధానులు అంటున్నాడు. మరి ఈ రోజుకీ మనకు రాజధాని లేదు. ప్రతిపక్షంలో ఉండగా, ఆ భూములు ఏమైపోయాయి అంటూ పోరాటం చేసినట్టు నటించాడు. నాడు చంద్రబాబు ఎయిర్ పోర్టు కోసం జీఎమ్మార్ సంస్థకు భూములిస్తే తప్పని చెప్పిన జగన్%ా% ఇవాళ అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ అంటూ అదే జీఎమ్మార్ సంస్థకు ఇచ్చాడు. ఇలాంటి తలతిక్క పనులను ఏమంటామంటే నవనందులు చేసే పనులు అంటాం. మగధ రాజ్యంలో చాణక్యచంద్రుగుప్తుల హయాంలో నవనందులు ఉండేవాళ్లు. తలతిక్క పనులు, హింస, దోపిడీలు ఇవన్నీ చేసేవాళ్లు. ఇప్పుడు ప్రజలందరూ చాణక్యచంద్రగుప్తుల్లా అవ్వాలి.. వ్యూహం పన్ని చంద్రగుప్తుల్లా పోరాటం చేయాలి%ా% అప్పుడు గానీ ఈ వైసీపీ నవనందులను గద్దె దింపలేం. చాలా తక్కువ సమయం ఉంది మనకు. ఇన్ని సంవత్సరాలు బలంగా రోడ్లపైకి వచ్చాం, దెబ్బలు తిన్నాం, తిట్లు తిన్నాం, నానా మాటలు అనిపించుకున్నాం, ఎప్పుడూ ఇంట్లోంచి బయటకు రాని మా ఇంటి ఆడపడుచులను కూడా తిట్టించుకున్నాం%ా% ప్రజల భవిష్యత్తు కోసమే ఇదంతా భరించాం. ఇవాళ జగన్ కు చిన్న గులకరాయి తగిలితే అది రాష్ట్రానికే తగిలిన దెబ్బ అన్నంతగా హంగామా చేస్తున్నారు. వాళ్ల కుటుంబంలో గొడ్డలివేటు గురించి అందరికీ తెలుసు%ా% అది గాయం కాదు బాలుడు అమర్నాథ్ ను చెరుకుతోటలోకి తీసుకెళ్లి దహనం చేసినప్పుడు మన మనసులు గాయపడవు, రాములవారి విగ్రహం కిందపడినా మా మనోభావాలు గాయపడవు, ఇతడికి గులకరాయి తగిలితే మాత్రం రాష్ట్రమంతా కదిలిపోవాలి. . నిన్న నా అఫిడవిట్ చూశారు. దాదాపు రూ.65 కోట్లు ట్యాక్స్ కట్టాను%ా% నా సత్తా ఎంతో చూడండి. అంత ట్యాక్స్ కట్టేవాడ్ని నాకు రాజకీయాల్లో డబ్బు సంపాదించాల్సిన అవసరం ఏముంది? కానీ మీ కన్నీరు ఒక చుక్క తుడవగలిగితే నాకు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. ఈ ముఖ్యమంత్రి లేస్తే క్లాస్ వార్ అంటూ మాట్లాడతాడు. చంద్రబాబు గారు, నేను పేదలను దోచేస్తామంట. కౌలు రైతులకు అండగా నిలిచేందుకు కోట్ల రూపాయలు ఇచ్చినవాడ్ని నేను. నేను కష్టపడి సంపాదించిన సొమ్మును ఇచ్చినవాడ్ని%ా% పేదల పొట్టకొట్టాల్సిన అవసరం నాకేముంది? చంద్రబాబు ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మించి బలమైన పునాది వేసిన వ్యక్తి%ా% 2000 సంవత్సరంలో విజన్ 2020 అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. జగన్ లాగా ఆయనకు కూడా ఆశలు ఉంటే ఈ రోజు ఆయనకు ఎన్ని లక్షల కోట్లు ఉండేవో! కానీ ఆయన అలాంటివేవీ పెట్టుకోలేదు. నాకు, చంద్రబాబుకు మధ్య కొన్ని విభేదాలు ఉంటాయి%ా% అయితే అవి విధానాలపైనే. నేను ఏదైనా పాలసీ గురించి చెబితే చంద్రబాబు గారు కొన్ని సూచనలు చెప్పి సరిచేస్తారు. కానీ జగన్ అలా కాదు%ా% అడ్డగోలుగా దోచేసే వ్యక్తి" అంటూ పవన్ ప్రసంగాన్ని ముగించారు.

## చంద్రబాబులా మోసపు వాగ్దానాలు చేయను

చేయలేదని వివరించారు. రైతు, పొదుపు సంఘాలకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసగించారని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు రూ.25 వేల డిపాజిట్ చేస్తామని చెప్పారని, ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి కింద రూ.రెండు వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి మళ్లీ ఇప్పుడు సూపర్ సిక్స్, సెవన్ అంటూ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. తాము మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా చూస్తామని తెలిపారు. టిడిపి చంద్రబాబు తన మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేశారని, 14 ఏళ్లు సిఎంగా చేసిన చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఒక్క మంచి పనీ లేదని విమర్శించారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. నగదు బదిలీ పథకం కింద రూ.2.70 లక్షల కోట్లు పేదలకు అందించామని తెలిపారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులను సాకు చూపకుండా బటన్‌లు నొక్కి పేదలకు సాయం చేశామన్నారు. రైతులకు, కార్మికులకు, పేద కుటుంబాలకు, సామాజిక తరగతులకు మంచి చేయగలుగుతుందనే విశ్వాసాన్ని తమ ప్రభుత్వం కలిగించిందని పేర్కొన్నారు. వలంటీర్లు మళ్లీ ఇంటింటికీ రావాలన్నా, పథకాలు కొనసాగాలన్నా తమను ఆదరించాలని కోరారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్లేనన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు కేవలం ఎంపీ, ఎమ్మెల్యేలను ఎన్నుకోవడం కోసమే కాదని, రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేవని పేర్కొన్నారు. ఎన్నికల్లో మోసం చేసి కుట్రలు, కుతంత్రాలతో గెలవాలనుకునే చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ఎన్నికల్లో మూడు పార్టీల కూటమి మోసాలకు చెంప చెల్లుమనేలా సమాధానం చెప్పాలని కోరారు. ఈ సభలో వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

**స్తంభించిన ట్రాఫిక్**

సిఎం సభాస్థలి జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో హైవేపై పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. సమావేశం ప్రారంభం, ముగింపు సందర్భంలో జనాలు ఒక్కసారిగా రహదారిపైకి రావడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సిద్ధం సభలకు ఆర్‌టిసి బస్సులను తరలించడంతో గ్రామీణ ప్రాంత రూటు బస్సులు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు వంటి ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించారు.

**వైసిపిలోకి మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి**

టెక్కలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, ఆమె కుమార్తె శిరీష వైసిపిలో చేరారు. ముఖ్యమంత్రి జగన్ వైసిపి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కొర్ల భారతి భర్త కీర్తిశేషులు కొర్ల రేవతీపతి గతంలో రెండుసార్లు టెక్కలి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రేవతీపతి మృతి తరువాత టెక్కలి ఉప ఎన్నికల్లో భారతి అప్పట్లో విజయం సాధించారు.

## ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా విశ్వజిత్, విజయవాడ సీపీగా రామకృష్ణ

ఉదయంలోగా బాధ్యతలు చేపట్టాలని ఈసీ ఆదేశించింది. అధికార వైకాపాతో అంటకాగుతూ... గత ఐదేళ్లుగా ఆ పార్టీ అరాచకాలకు అడుగడుగునా కొమ్ముకాస్తూ వచ్చిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతిరాణా... ఎన్నికల షెడ్యూలు వచ్చాక కూడా వైకాపాకు అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపిన ఎన్నికల సంఘం చివరికి వారిద్దరిపై చర్యలు తీసుకుంది. తర్వాత స్థానాల్లో ఉన్న అధికారులకు బాధ్యతలు అప్పగించి, తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యేవరకూ వారికి ఎన్నికల సంబంధిత విధులేవీ అప్పగించొద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.

## ఆడబిడ్డలను సొంతకాళ్ళపై నిలబెట్టాలన్నదే నా ధ్యేయం

మీ అందరికీ పుట్టినిల్లు. ఏ కష్టమొచ్చినా మాకు చెప్పుకునే స్వేచ్ఛ మీకు ఉంది. మీ సంక్షేమం, అభివృద్ధి, మీ సాధికారతే నా ధ్యేయం. ఆడబిడ్డలకు చదువు, ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించింది టీడీపీనే. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలు చేసుకునేలా చేశాం. మహిళల కోసం ప్రత్యేకంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు సొంత కాళ్లమీద నిలబడేలా చేశాం. రూపాయి మీరు పొదుపు చేస్తే దానికి రివాల్వింగ్ ఫండ్ ఇచ్చాను. పసుపు-కుంకుం డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలతో పాటు మీరు తయారు చేసిన వస్తువులను విక్రయించడానికి డ్వాక్రా బజార్లు పెట్టాం.

**జగన్ పాలనలో ఆదాయం కంటే ఖర్చులు...అప్పులే ఎక్కువ**

ఆడబిడ్డలు ఆదాయాన్ని పెంచుకునే విధంగా చేశాం. ఐదేళ్లుగా ఆడబిడ్డలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అందుకే మీకు అండగా నేనున్నానని భరోసా ఇవ్వడానికి ఈరోజు మీ పెద్ద కొడుకుగా ఇక్కడికి వచ్చాను. ఐదేళ్లుగా మీ జీవితాలు తలకిందులయ్యాయి. జగన్ చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా పోయింది. నా ఆడబిడ్డల జీవితాలతో చెలగాటమాడిన జగన్మోహన్ రెడ్డి ఒక సైకో. ఈ ప్రభుత్వంలో ఆదాయం కంటే ఖర్చులు, అప్పులే ఎక్కువ పెరిగాయి. దానికి కారణం ఒక అసమర్థుడి పరిపాలన. జగన్ పాలనలో నిత్యం మోసాలు, అరాచకాలతో రాష్ట్ర నిండిపోయింది.

**ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకూడదు**

టీడీపీ హయాంలో మహిళల పేరుమీద ఇళ్లు కట్టించి ఇచ్చాం. తాగుడుకు బానిసై ఇళ్లు తాకట్టు పెట్టే పరిస్థితి రాకుండా ఉండాలని మీ పేరుపై కట్టించాం. మహిళల్లో అక్షరాస్యత పెంచాం. బిడ్డలను చదివించి మంచి ఉద్యోగాలలో స్థిరపడేలా చేశారంటే దానికి తెలుగుదేశం పార్టీ. ఉన్నత స్థితిలో ఉన్న మహిళలను చూస్తే నాకు గర్వంగా ఉంటుంది. ఓటుకు ఇంకా 18 రోజులే ఉంది...మీరు వేసే ఓటుతో జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలపాలి. ఒక్కప్పుడు బియ్యం కేజీ రూ.40 ఉంటే ఇప్పుడు రూ.60కి పెరిగింది. కందిపప్పు గతంలో రూ.87 ఉంటే ఇప్పుడు రూ.160, చింతపండు రూ.122 ఇప్పుడు రూ.240కి పెంచారు. వంటనూనే రూ.60 ఇప్పుడు రూ.120, పంచదార కూడా ఈ ప్రభుత్వంలో చేదైపోయింది. గ్యాస్ సిలిండర్ గతంలో రూ.726 ఇప్పుడు రూ.1175 కు పెరిగింది. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. చెప్పుకుంటూ పోతే అన్నింటి మీద రెట్టింపు భారం పడింది.

**మద్య నిషేధం చేస్తానని రేట్లు పెంచారు**

సంపూర్ణ మద్య నిషేధం చేస్తానని చెప్పి రేట్లు పెంచాడు. ఒకప్పుడు క్వార్టర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 చేశారు. నాశిరక మద్యం వల్ల లివర్లు పాడవుతున్నాయి. గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రం సర్వనాశనమైంది. ఒక్కసారి గంజాయికి అలవాటయితే మీ బిడ్డలు మీ చేతల్లో ఉండరు. నిత్యావసర సరుకులు కావాలంటే కరెంటుతోనే పని అందుకే కరెంటు ఛార్జీలు పెంచి వాటి బిల్లు కూడా మీ మీద వేస్తారు. అమ్మఒడి ఇస్తున్నానని చెప్తున్నాడు మొదటి సంవత్సరం రూ.15 వేలు అని చెప్పాడు తర్వాత ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ.13 వేలకు కుదించారు. టీడీపీ ప్రభుత్వంలో తల్లికివందనం ద్వారా ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇచ్చే బాధ్యత నాది. జగన్ రెడ్డి 10 రూపాయలు ఇచ్చి రూ.100 దోచేస్తున్నారు. అందుకే పేదవారు ఇంకా నిరుపేదలవుతున్నారు.

**మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు**

'మహాశక్తి' పథకాల ద్వారా మహిళల కోసం నాలుగు కార్యక్రమాలు తీసుకొచ్చా. ప్రతి మహిళకు నెలకి రూ.1500, ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15000, 'దీపం' పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తాం. తాగడానికి నీళ్లు లేక కలుషితమైన నీళ్లు తాగడం వల్ల కిడ్నీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీళ్లు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కి మిమ్మల్ని మోసం చేస్తున్నాడు. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశాడు.

**2 సెంట్లలో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది**

సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచాలి. పెంచిన ఆదాయాన్ని పేదవాళ్ల కోసం ఖర్చు పెట్టాలి. సెంటు పట్టాలను రద్దు చేయ్యను...వాటినీ పూర్తి చేస్తాం. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాది. గతంలో మన ప్రభుత్వంలో పేదవారి కోసం టిడ్కో ఇళ్లు నిర్మించాను. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత నేను కట్టించిన ఇళ్లకు రంగులేసుకున్నాడే తప్ప మీకు ఇవ్వలేదు. డబ్బులు కట్టిన వాళ్లకు టిడ్కో ఉచితంగా ఇచ్చే బాధ్యత నాది.

**వృద్ధులకు రూ.4 వేలు...దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్**

వైసీపీ ప్రభుత్వం పెన్షన్లతో శవరాజకీయాలు చేస్తోంది. పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000కు పెంచి సంక్షేమానికి టీడీపీ నాంది పలికింది. మన ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి రూ.4000 లు పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్,మే, జూన్ నెలలవి కూడా కలిపి పెంచిన పింఛను జూలైలో ఇస్తా. దివ్యాంగులకు రూ.6000 ఇస్తాం. గౌరవ వేతనాన్ని వాలంటీర్లకు రూ.10 వేలకు పెంచుతాం. నరేగా పనుల్లో కూడా స్కామ్ జరుగుతోంది. పేదవాళ్లు జీవనోపాధి కోసం నరేగ పనులు చేసుకుంటారు. ఎండాకాలంలో మామూలు సమయం కంటే 40 శాతం కూలీని మా హయాంలో పెంచాం. నరేగాలో మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చి పేదవారికి అండగా ఉంటాం.

**శ్రీకాకుళం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు**

మత్స్యకారుల కోసం మినీ జెట్టీలు ఏర్పాటు చేస్తా. ఇక్కడ స్టేడియం కట్టిస్తా. పాలకొండ రోడ్డు, ఔటర్ రింగు రోడ్డు నిర్మిస్తాం. శ్రీకాకుళంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు సమస్యను పరిష్కరిస్తాం. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాది. రాష్ట్రంలోనే తలసరి ఆదాయం తక్కువ వచ్చే జిల్లా..ఎక్కువ వలసలు వెళ్లే జిల్లా ఇది. యుద్ధానికి మేము సైతం సిద్ధమని ప్రాణాలు సైతం త్యాగం చేసే ఘనత శ్రీకాకుళం ప్రజలది. శ్రీకాకుళం జిల్లా అంటే త్యాగాలకు గడ్డ. అన్ని కులాలకు, అన్ని వర్గాలకు, ప్రాంతాలకు న్యాయం చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీది. ఈ రోజు ఈ కూటమి పార్టీలది కూడా ఒకటే నిర్ణయం రాష్ట్రాన్ని బాగు చేయాలి. అభివృద్ధి చేసి నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. మెగాడిఎస్సీ పైనే తొలి సంతకం పెడతా.

## టీడీపీ అధినేతపై ఏపీ సీఈవో మీనా సీరియస్.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు!

క్లిప్పులను పరిశీలించిన సీఈవో.. వివరణ ఇవ్వాలంటూ చంద్రబాబుకు నోటీసులు జారీ చేశారు. కొన్ని నోటీసులకు మాత్రమే సమాధానం ఇచ్చిన చంద్రబాబు, మరికొన్నింటికి స్పందించలేదు. అయితే చంద్రబాబు ఇచ్చిన సమాధానంపై సీఈవో మీనా సంతృప్తి చెందలేదు. చంద్రబాబుపై తదుపరి చర్యలు తీసుకోవాలంటూ.. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. చంద్రబాబు వ్యాఖ్యల వీడియో క్లిప్పులను కూడా జత చేశారు.

ప్రజాగళం పేరుతో నిర్వహిస్తోన్న ఎన్నికల సభల్లో పాల్గొంటున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలంటూ లేఖ రాయడంతో కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

కాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ జనరల్ విభాగంలో 42,723 మంది పరీక్షలు రాయగా, వారిలో 27,287 (63.86 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి ప్రారంభంకానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సిఒఇ జయప్రదబాయి, జెడి వై శ్రీనివాస్, సిజిజి డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు.

## రెండో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం!

20 స్థానాలకు, కర్ణాటకలోని 28 స్థానాలకు గానూ 14 సీట్లలో, రాజస్థాన్‌లో 13, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో ఎనిమిదేసి సీట్లలో, మధ్యప్రదేశ్‌లో ఏడు, అస్సాం, బీహార్‌ల్లో ఐదేసి నియోజకవర్గాల్లో, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్‌లో మూడేసి సీట్లలో, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌ల్లో ఒక్కో స్థానానికి శుక్రవారం ఎన్నికలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5గంటలకు ముగుస్తుంది. ఈ రెండో దశ పోలింగ్‌లో పాలక బిజెపికి, ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌కు మధ్య గట్టి పోటీ వుండనుంది. రెండో దశలో కొంతమంది ప్రముఖులు బరిలో వున్నారు. సిపిఎం నుంచి కోవిడ్ కట్టడిలో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకున్న కేరళ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి కె.కె.శైలజ వడకర నుండి, పాలక్కాడ్ నియోజకవర్గం నుండి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్, పతనాంతిట్ట నుంచి కేరళ మాజీ ఆర్థిక మంత్రి డాక్టర్ థామస్ ఇజాక్ తదితరులు పోటీ పడుతున్నారు. వాయనాడ్ నుండి రాహుల్ గాంధీ, తిరువనంతపురం నుండి కాంగ్రెస్‌కు చెందిన శశి థరూర్, బిజెపికి చెందిన రాజీవ్‌చంద్రశేఖర్, మథుర నుండి హేమమాలిని, రాజ్‌నంద్‌గావ్ నుండి భూపేష్ భాగెల్, బెంగళూరు రూరల్‌నుండి డి.కె.సురేష్, బెంగళూరు సౌత్ నుండి తేజస్వి సూర్య ప్రభృతులు పోటీ పడుతున్నారు.17 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో మొదటి దశ పోలింగ్ ఈ నెల 19న జరిగింది.

## కేసీఆర్ బస్సుయాత్ర డైరీలో తొలిపేజీ

జలసిరులు. కృష్ణమ్మతో గోదావరి కరచాలనం. బేసిన్లను చెరిపేసే జలబంధం ఆవిష్కరణ. రైతుల ఇండ్లు పంటరాసులతో పరవశించిన దృశ్యాలు. పదేండ్ల కేసీఆర్ పాలనలో తులతూగిననేల ఎందుకో చిన్నబోయింది. నిన్నమొన్నటిదాకా సిరులు కురిసిన నేల నేడు చిన్నబోయింది. రైతుబంధు పోయింది. బోనస్ బొంకులు రుణమాఫీ. దేవుళ్ల నెత్తిన చెయ్యి. రుణమాఫీ ఆశల ఉసురు తీస్తున్నరు. పాతను రోత అంటున్నరు. ఓట్లకోసం తిట్లపురాణం తెరిస్తే తెరిసిండ్లు.. మంచిదే కానీ, ధాన్యపు సిరులతో కాలర్ ఎగరేసిన రైతు ఇప్పుడు చేతులు జోడించి పంట కొనమని ప్రాధేయపడుతున్న దయనీయ చూపులు. గన్నీబ్యాగుల కోసం ఎదురుచూపులు. ఐకేపీ కేంద్రంలో 20 రోజులైనా సంచుల వడ్లు సంచులనే మూలుగుడు. యాభైఏండ్ల గోస ..14 ఏండ్ల పోరాటం.. పదేండ్లు నవ్వులు.. నాలుగైదు నెలలకే బొగ్గలను నాటేస్తున్న పాలకులు. 'బండెనక బండికట్టి.. పదహారుబండ్లు కట్టి.. ' పాటపుట్టన నేల మీద పరిహాసపు సర్కారు పగబట్టిన సిత్రాలు.

**రైతు ఉద్యమం రాజుకుంటున్నదా?**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఇల్లు బైలెల్లిండు. ఎన్నికలవేళ అన్ని పార్టీలు ఓట్లు అడగడం సహజం. కానీ, కేసీఆర్ అందుకు భిన్నమైన పంథాను ఎంచుకున్నారు. రాష్ట్రసాధన ఉద్యమ సమయంలో అనుసరించిన వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, సూర్యాపేట ఈ రెండుచోట్ల మినహా మరెక్కడా ఓట్ల ప్రస్తావన తేలేదు. ఆ రెండు చోట్ల మాత్రమే రాజకీయ ప్రసంగాలు చేశారు. కానీ, హైదరాబాద్‌లోని తన నివాసం (నందినగర్) నుంచి తెలంగాణ భవన్ చేరుకొని అక్కడ తెలంగాణ తల్లికి పూలమాల వేసి బస్సుయాత్ర నల్లగొండకు బయలుదేరింది. ఉప్పల్, ఎల్బీనగర్, చౌటుప్పల్, నార్కట్‌పల్లి, నల్లగొండ మాడ్గులపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లి, తిప్పర్తి, నార్కెట్‌పల్లి బైపాస్ కేతెపల్లి, సూర్యాపేట మీదుగా కేసీఆర్ తొలిరోజు బస్సుయాత్ర సాగింది. బస్సు నడిచిన బాటలో గ్రామాలు, పట్టణాలు కలిసినచోటల్లా గులాబీపూలవాన కురిస్తే, పంటపొలాలు.. రైతుకల్లాలున్నచోట రైతన్నల ధీనగాథలు వింటూ సాగారు. కేసీఆర్ తన పర్యటనలో రైతుల దుస్థితిపై పిడికిలెత్తారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో నెలకొనే వాతావరణానికి సంకేతమిచ్చారు. అప్రమత్తంగా ఉండి రైతును ఆదుకోకపోతే సర్కారుపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరిక జారీచేశారు. రైతుగుండెకు ఎలా ధైర్యమిచ్చారో.. సామాన్యులకు అంతేఅండగా ఉంటానని హామీ ఇచ్చారు. పదేండ్లు ఉండడం వల్ల కేసీఆర్ పలకరింపునకు దూరమైన పల్లెలు మాడ్గులపల్లి దాబా సాక్షిగా పులకరించిపోయాయి.

## మరొక్క అవకాశం ఇవ్వండి...


### ప్రజాగళం ప్రచారంలో ఎమ్మెల్యే వేగుళ్ళ...



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**-మండపేట నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగా ఎవరు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. మరోసారి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం, వడ్లమూరు, అచ్యుతాపురం, నిడసనమెట్ట, నేలటూరు గ్రామాలలో వల్లూరు గ్రామంలో బుదవారం ఆయన ప్రచారం నిర్వహించారు.మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ తో కలసి ప్రజాగళం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల జనసేన-బీజేపి-టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వేగుళ్ళకు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. హారతులు పట్టరు. గుమ్మడికాయలతో దిష్టి తీశారు. ప్రచారంలో వేగుళ్ళ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పలువురు నాయకులు భారీ గజమాలలతో సత్కరించారు. ఈ సంధర్బంగా వేగుళ్ళ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పాలించిన వైసీపీ చేసినవన్నీ దగాలు, మోసాలని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా, గంటి హరీష్ మాధూర్ ను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన-బీజేపీ-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కాకినాడ రూరల్ అసెంబ్లీ అభ్యర్థిగా పిల్లి సత్యలక్ష్మీ నామినేషన్ దాఖలు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కాకినాడ రూరల్



అసెంబ్లీ అభ్యర్థిగా పిల్లి సత్యలక్ష్మీ 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు బుధవారం మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజుతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆమె నివాసం నుండి సర్పవరం తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తో వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్ కు రెండు సెంట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతపురం బయటకు వచ్చిన సత్యలక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి మంగపతి పళ్ళంరాజు ఆశీస్సులతో కాకినాడ రూరల్ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. దేవుని దయ, ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా ప్రసాద్, మల్లిపూడి రాంబాబు తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## అట్టహాసంగా రూరల్ వై.సి.పి అభ్యర్థి చెల్లుబోయిన వేణు నామినేషన్ దాఖలు

### - బోమ్మూరు కలెక్టర్ వారి కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమహేంద్రవరం రూరల్ వై.సి.పి అభ్యర్థి చెల్లుబోయిన వేణు నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా వైఎస్ఆర్సీపీ రూరల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు కదిలి వెళ్ళారు.అనంతరం తూర్పు గోదావరి జిల్లా బోమ్మూరు జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయం లో రిటర్నింగ్ అధికారి తేజ్ భరత్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఆయన వెంట జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్,రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెడపాటి షర్మిలారెడ్డి, వై.ఎస్.ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజుబాబు, ప్రముఖ న్యాయవాది గోందేశి శ్రీనివాసరెడ్డి,వైశ్య సంఘం నాయకులు బోండాడ ప్రభాత్ తదితరులు ఉన్నారు.



## మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలించిన ఎంపిడిఓ

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అల్లవరం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల నం. 135 పోలింగ్ కేంద్రం ను మోడల్ పోలింగ్ కేంద్రం గా తీర్చి దిద్దుతున్నారు. ఈ కేంద్రాన్ని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ బుధవారం పరిశీలించారు. ఏర్పాటు చేసిన బ్యారి కేడ్స్ , సైనేజ్ బోర్డ్ లు, ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి సదుపాయాలు అమలాపురం రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు ఏర్పాటు చేయాలని అదేవిధంగా పరిసరాలు ఆహ్లాద కరంగా, పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శి రాజ్ మోహన్, వి ఆర్ ఓ లు , బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీనా లేక నామినేషన్ ర్యాలీనా అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం

### విజయోత్సవ సభను తలపించేలా బండారు నామినేషన్‌లిసాగరాన్ని తలపించిన జన సందోహం



**విజయోత్సవ ర్యాలీనా లేక నామినేషన్ ర్యాలీనా అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం విజయోత్సవ సభను తలపించేలా బండారు నామినేషన్‌లిసాగరాన్ని తలపించిన జన సందోహం**

**కొత్తపేట ఆలమూరు రావులపాలెం ఆత్రేయపురం. కొత్తపేట నియోజకవర్గం ఏప్రియల్ 24. విశ్వం వాయిస్ న్యూస్. :** మనం చరిత్రలో పురాణాలలో ఇతిహాసలలో రామాదండు అంటే విన్నాం కానీ దృశ్య మాలిక రూపంలో మాత్రం మనం చూడలేదు. ఇలా ఉంటారు అనేది కేవలం ఊహించటమే ఇప్పటి తరం వంతు అయింది. అయితే రామాదండు ఎలా ఉంటుందో తెలియదు కాని బుధవారం కొత్తపేట నియోజకవర్గంలో పసుపు దండును దృశ్య రూపంలో చూసాం. ప్రతి పక్షం పార్టీలో అసలు ఏమి లేదు అనేస్థాయి నుండి బండారు సోదరులు చేసిన కృషి వల్ల మార్పు కోరుకుంటున్న ప్రజానీకం గుండెల్లో నుండి ఏదైనా చేయగలం అనే దాకా ముందుకు సాగారు ఎన్డీఏ తమ్ముళ్లు. ఒక పక్క పార్టీపై అభిమానం, మరో ప్రక్క బండారు సోదరులు చేసే సేవా కార్యక్రమలు వెరసి మొత్తంగా బుధవారం నామినేషన్ కోసం నియోజకవర్గ రహదారులు పసుపు,తెలుపు, కాషాయమయంగా మారాయి. బండారు ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట ఆర్డీఓ కార్యాలయానికి చేరుకొని ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు సత్యానందరావు కొత్తపేట ఆర్డీఓ జీవివి సత్యనారాయణకు ఉదయం గం 11.40 నిమిషాలకు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మరో నామినేషన్ సెట్ ను సత్యానందరావు సతీమణి కమలారాణి ఆర్డీవోకు నామినేషన్ పత్రాలను అందజేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, టీడీపీ నేతలు ఆకుల రామకృష్ణ, బూసి జయలక్ష్మి, ముదునూరి వెంకటరాజు, ముత్యాల బాబ్జి, పాలూరి సత్యానందం సమక్షంలో దాఖలు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో గల ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాల నుండి వేలాదిగా జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనం.. జనం ప్రభంజనంలిపోటెత్తిన ఎన్డీఏ దళం ఆలమూరు మండలంలో పార్టీ కోసం ఎందాకైనా అంటూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖద్వారమైన మడికి నుండి చెముడులంక,బడుగువానిలంక, చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం గ్రామాల నుండి వేలాదిగా కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీగా జొన్నాడ చేరుకుని, అలాగే గుమ్మిలేరు నుండి కొత్తూరు సెంటర్, ఆలమూరు మీదుగా జొన్నాడ చేరుకున్న కార్యకర్తలు జొన్నాడ గౌతమి బ్రిడ్జి మీదుగా జన సముద్రాన్ని తలపించేలా నామినేషన్ కు తరలి వెళ్లారు. ప్రథమంగా ఆయా గ్రామాల నాయకులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ప్రారంభించిన ర్యాలీలో వందలాది కారులు, ద్విచక్ర వాహనాలు చూసి ఔరా అనిపించేలా చేసింది. ఇంతింతై వటుడింతై అనే చందంగా ర్యాలీ ఒక్కో గ్రామాన్ని తాకుతుంటే ర్యాలీ ఇంకా పెరుగుతూ వచ్చింది. జొన్నాడ నుండి రావులపాలెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ర్యాలీ వాహనాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. నియోజకవర్గ ప్రజలు మొత్తం రోడ్డెక్కార అనే విధంగా జాతీయ రహదారి మొత్తం పసుపు, కాషాయం, తెలుపు మయంగా మారింది. ఇది విజయోత్సవ ర్యాలీనా లేక నామినేషన్ ర్యాలీనా అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అసలు ఇంత కాలం టీడీపీ పై ఇంత అభిమానం ఏమి అయిందని, ఒక్క సరిగా సునామీ, ఉప్పెనలాగా అభిమానం ఉప్పొంగి ఇలా రహదారిపైకి వచ్చింది అంటూ ప్రజల్లో చర్చ సాగుతోంది. ఇలా ఈ రోజు జరిగిన కార్యక్రమం చూస్తుంటే బండారు గెలుపుతో చరిత్ర తిరగరాయటం తథ్యం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అసలే వేసవి కాలం, మండుటెండలు అయిన అభిమాన కట్టలు తెంచుకొని నమ్ముకున్న పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతాల కోసం, అభిమాన నాయకుని కోసం ఈ రోజు సత్తాసాటారు. పిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు అభిమానానికి వయసు సంబంధం లేదని నిరూపించారు.ఏది ఏమైనా వేలాది మంది అభిమానుల నడుమ బండారు నామినేషన్ కార్యక్రమం చరిత్ర లోనిలిచిపోయేలా ఉందనేది ప్రజల ఆలోచన. తమ ఓటు బ్యాంకుగా చెప్పుకుంటున్న కొన్ని సామాజిక వర్గాల వారు కూడా భారీ సంఖ్యలో తరలి రావటం బండారు గెలుపుకు మాత్రం కారణం అవుతాయి అంటూ ప్రజలు భావిస్తున్నారు. ఇదే మాత్రం ఓటు రూపంలో మారితే ఇదొక అపురూప ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతుంది.

# జనం గుండెల్లో జగన్

### - జగన్‌కు ఓటేస్తేనే.. పథకాలన్నీ కొనసాగుతాయి - చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికి ముగింపే - తుప్పుపట్టిన సైకిల్ ఇక మూలకే - బొమ్మూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు

**బొమ్మూరు (రాజమండ్రి రూరల్),విశ్వం వాయిస్ దినపత్రిక:**
త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని, చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆ పథకాలన్నీ కనుమరుగవుతాయని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. బుధవారం రాత్రి రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోందేశి శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో జె.ఎల్.బి నగర్, పంచాయతీ వీధి, కొత్తపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ మూడు పార్టీల కూటమి మోసాలకు వైకాపాకు ఓట్లు వేసి చెంపచెళ్లు మనేలా సమాధానం చెప్పాలి. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. జగన్ విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చారని పర్. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపామన్నారు. దోచుకోవడం, పంచుకోవడం వారి అలవాటని.... అయితే జగన్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ధనికులకు, పేదలకు వేర్వేరు చదువుల వ్యత్యాసం తుడిచివేశామన్నారు. చంద్రబాబు పేరు చెబితే ఒక మంచి పని కూడా గుర్తుకురాదన్నారు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదన్నారు. చంద్రబాబు మోసగాడని, జగన్ నిజాయితీపరుడని హితవు పలికారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం.. బడుగు బలహీన వర్గాల సామాజిక సాధికారత కోసం కృషిచేసిన



మన ముఖ్యమంత్రి జగనన్నను మళ్ళీ గెలిపించాల్సి ఉందని, అప్పుడే పేదలకు, ధనవంతులకు మధ్య అంతరం తొలగి పోతాయన్నారు. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి.. మీకు మంచి జరిగి ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్కా రాజబాబు,మద్దాల అను, చెల్లయమ్మ, త్యాగరాజు,దాకే శ్రీను,రెల్లి రమణ,తోడేటి రాజా, సుబ్బారెడ్డి, రామారెడ్డి, అంగాడ సత్యప్రియ, పెయ్యల రాజేష్, నక్కా రాజేంద్ర, సమీరా, ఆశా, శేఖర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమితోనే అభివృద్ధి సంక్షేమం - బత్తుల కోరుకొండలో జోరుగా కూటమి ఇంటింటి ప్రచారం

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ కూటమి విజయంతోనే సాధ్యమని రాజానగరం నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండలో తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జన సైనికులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు సవివరంగా వివరించారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా సాగించారు. అనంతరం బొడ్డు వెంకటరమణ చౌదరి,బలరామకృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని, మరల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న యువత భవిష్యత్తుకు నాంది పలకాలన్న ఎన్డీఏ కూటమితోటే సాధ్యమని ప్రజలు గ్రహించి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రాజానగరం నియోజకవర్గంలోనూ ప్రజలు మార్పు కోరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుబాటి



పురందేశ్వరి, బత్తుల రామకృష్ణులకు అఖండ విజయాన్ని చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జక్కంపూడి జన జైత్రయాత్ర ఎన్నికల ప్రచార కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి శ్రీమతి జక్కంపూడి రాజశ్రీ గడపగడపన జక్కంపూడి రాజాకు ప్రశంసలు వెల్లువ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో జక్కంపూడి రాజశ్రీ జక్కంపూడి జన జైత్రయాత్ర (ఇంటింటికీ ప్రచారం) కార్యక్రమంలో భాగంగా సంబంధిత నాయకులతో కలిసి ప్రతీ గడపకూ వెళ్తూ మహిళలకు బొట్టు పెట్టి , ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ జగనన్నను , జక్కంపూడి రాజాను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కొత్తపేట నియోజకవర్గంలో పలువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు




యన్ ఓ 47 కొత్తపేట ఏ/సి నందు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయుచున్న దడాల చంద్రరావు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయుచున్న రౌతు ఈశ్వరరావు మరియురౌతు కాశీ విశ్వనాథ్. ఇండిపెండెంట్ అభ్యర్థి గా ఇసుకపట్ల ఇమ్మనుయేలు కుమార్ మరియు జై భారత్ పార్టీ అభ్యర్థిగా సత్యాల అరుణ్ కిరణ్ నామినేషన్ లు దాఖలు చేశారు.

## కిత్తనచెరువు,సరిపల్లి లో విస్తృత ప్రచారం చేసిన అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం బుధవారం ,కితన చెరువు ,సరిపల్లి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన ,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు కరెంటు మంచినీరు రోడ్లు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్ లు,మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు, పోతుల బుజ్జి, పులపర్తి వెంకటేశ్వరరావు, కుంచె గౌరీ శ్రీనివాస్, ఎల్లమిల్లి శ్రీను, బండారు వెంకటేశ్వరరావు, గెడ్డం సురేష్, రాయుడు అయితా బత్తుల ఉమామహేశ్వరరావు త్రిమూర్తులు, తొత్తరమూడి కృపానందం, చవటపల్లి శ్రీను, గెడ్డం సత్యనారాయణ, కంఠంశెట్టి వెంకటేశ్వరావు, ఇంజే సుధాకర్, చవటపల్లి పెదబాబు, చవటపల్లి పేరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## తిరుమాలిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపులకి ఘన స్వాగతం పలికిన సర్పంచ్ సూతి ప్రసాద్,,



**ఏలేశ్వరం, ఏప్రిల్ 24, విశ్వం వాయిస్ న్యూస్,,**
కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో గడపగడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావుకు సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ స్వగృహంలో తన అనుచరులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బంగా వరుపుల సుబ్బారావుని సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ భారీ గజమాలతో సత్కరించారు.అనంతరం వరుపుల సుబ్బారావు సర్పంచ్ ప్రసాద్ ఏర్పాటుచేసిన తేనీటి విందును స్వీకరించి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలతో కరపత్రాల పంచుతూ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారథి, వైఎస్ఆర్సిపి నాయకులు సూతి ప్రసన్న,ఎరికిరెడ్డి శివన్నారాయణ,బుల్లి వీర్రాజు,వడ్డి నాని, కానూరి దుర్గాప్రసాద్,బీశెట్టి అప్పలరాజు,భేరి అరవింద్,గుల్లంపూడి గంగాధర్,ఉగ్గిరాల రాజబాబు, రామిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లాకు రాక







**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
జిల్లాకు వచ్చిన సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు కే. బాలసుబ్రమణ్యం, కమల్ కాంత్ సరోఫ్ లని స్థానిక ఇరిగేషన్ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు మంగళవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులుగా తమిళనాడు కి చెందిన కే. బాలసుబ్రమణ్యం తూర్పు గోదావరి జిల్లాలో అనపర్తి, రాజానగరం, రాజమండ్రీ అర్బన్, రాజమండ్రీ రూరల్ నియోజక వర్గాల పరిధిలో సాధారణ పరిశీలకులు గా వ్యవహరించనున్నారు. సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు హిమాచల్ ప్రదేశ్ కు చెందిన కమల్ కాంత్ సరోఫ్ కొవ్వూరు,నిడదవోలు , గోపాలపురం నియోజక వర్గాల పరిధిలో పరిశీలకులుగా వ్యవహరించనున్నారు . గుజరాత్ కి చెందిన పోలీస్ పరిశీలకులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు, నరసాపురం పార్లమెంట్ నియోజక వర్గాని గుజరాత్ కేడర్ కి బలరామ్ మీనా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ,నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, ఈ.వి.ఎమ్ లను నియోజక వర్గాల పరిధిలోని తాత్కాలిక గోడౌన్ లకీ తరలింపు,పోలింగు సిబ్బందికి శిక్షణ, తదితర అంశాలపై కలెక్టర్ మాధవీలత వివరించడం జరిగింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 25 ఏప్రిల్ 2024

www.viswamvoice.com






## భారీ జన సందోహంతో ఎంపీ అభ్యర్థి ఉదయ్ నామినేషన్...

### కూటమికే ప్రజలు పట్టం...

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జనసేనాని పవన్ ... కిక్కిరిసిపోయిన కాకినాడ నగరం...

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

భారీ జన సందోహంతో కాకినాడ జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తమ నామినేషన్ను దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షంగా హాజరై నిలిచారు. బుధవారం ఉదయం కాకినాడ జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ వేసే నిమిత్తం విద్యుత్ నగర్లో ఉన్న తన కార్యాలయం నుండి భారీ జన సందోహంతో ర్యాలీగా బయలుదేరారు. మేళ తాళాలు, కొమ్ము డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. ర్యాలీ విద్యుత్ నగర్, ఇంజనీరింగ్ కళాశాల, మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంకి చేరుకోవాల్సి ఉంది. మెయిన్ రోడ్డు దగ్గరకి ర్యాలీ హాజరయ్యే సమయానికి జనసేనాని పవన్ కళ్యాణ్ తోడయ్యారు. అక్కడి నుంచి భారీ ఎత్తున జన సమీకరణతో మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుంది. అనంతరం అక్కడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తమ నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం నామినేషన్ దాఖలు చేసి తిరిగివచ్చి విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల బాగు కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీలు జతకట్టాయని ఇది తమ కోసమేనని ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా జనసేన తరపున ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారని ఆయన చెప్పారు. ఆయన చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తగా ఎదిగారని ఆ విధంగానే కాకినాడ పార్లమెంటు అభివృద్ధి పదంలో ముందు ఉంచుతారని నమ్ముతున్నానన్నారు. ఒకప్పుడు కాకినాడలో ప్రశాంత వాతావరణంగా ఉండేదని ప్రస్తుతం గంజాయి, మాఫియాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ బారి నుండి కాపాడాలని జనసేన, బీజేపీ, టీడీపీ కూటమికి పట్టం కట్టాలని కోరారు. ఈ ర్యాలీలో కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), తోట సుధీర్, బుర్ర కృష్ణంరాజు, బోళ్ళ కృష్ణ మోహన్, ఉండవల్లి వీర్రాజు, టీవీ రామారావు, వరుపుల తమ్మయ్య బాబు తదితర కార్యకర్తలు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నియోజవర్గం రుణం తీర్చుకుంటాం..

### వీఅభివృద్ధి బాట పట్టిస్తాం... ప్రజలు మార్పు కోరుతున్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు..









**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:–** మండపేట నియోజవర్గ ప్రజలు తనపై ఉంచిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని వారి రుణాన్ని తీర్చుకుంటానని మండపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. నామినేషన్ల దాఖలు అనంతరం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు. తాను మండపేటలో గెలుస్తానని చెప్పేందుకు సాక్ష్యం నామినేషన్ కోసం తనకు మద్దతుగా విచ్చేసిన జనమేనని పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం జో తన నామినేషన్ కు జనాన్ని డబ్బు పెట్టి రప్పించుకున్నారని విమర్శించారు. పెట్రోల్ కుపన్ లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. తనపై ప్రేమ తో వేలాది మంది వచ్చారన్నారు. ఒక్కరూపాయి ఇవ్వలేదన్నారు. అపూర్వ స్పందన రావడమే తన విజయానికి నిజమైన సాక్ష్యమని పేర్కొన్నారు. కేవలం రెండు రోజులు వ్యవధిలో తాను ఇచ్చిన పిలుపుకు వేలాది సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ప్రజలు స్పందించి మండుటెండను సైతం లెక్కచేయకుండా నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసినందుకు ఆయన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండపేటలో 2019లో జరిగిన ఎన్నికల్లో సుమారు పదివేల ఓట్ల మెజార్టీ తో జో గెలిచారన్నారు. రెండేళ్ల అనంతరం 2021లో తాను ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన మండపేట మున్సిపల్ ఎన్నికల్లో దాదాపు 5వేల మెజార్టీ వచ్చిందన్నారు. ఇక నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు వైసిపి కైవసం చేసుకుందని తెలిపారు. జడ్పిటిసిలు ఎంపీటీసీలు ఎంపీపీలు సైతం తామే గెలుపొందామని పేర్కొన్నారు. రెండేళ్ల వ్యవధిలో జగన్ ప్రభుత్వం పై ఈ ప్రజలకు ఏర్పడిన నమ్మకమే ఆ విజయాలకు సూచికగా పేర్కొన్నారు. అదే తరహాలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండపేటలో ఒక్క సెంటు భూమి కూడా జోగేశ్వరరావు ఇవ్వలేకపోయారని విమర్శించారు. గతంలో వైయస్సార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భిక్కిన కృష్ణార్జున చౌదరి గొల్ల పుంత కాలనీలో దాదాపు 105 ఎకరాలు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. ఆ తర్వాత ఉపముఖ్యమంత్రిగా ఉన్న పిల్లి బోస్ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ళ పట్టాలు ఇచ్చి జగనన్న కాలనీలు అభివృద్ధి అయ్యాయని పేర్కొన్నారు. జోగేశ్వరరావు చేసింది శూన్యమని ప్రజలు మార్పు కోరుతున్నారని ఇక్కడ వైసిపి జెండా ఎగరవేయడం ఖాయంగా పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి కావడం తధ్యమని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ మండపేట నియోజకవర్గంలో తోట త్రిమూర్తులకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, కోనసీమ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మండపేట పురపాలక సంఘ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, మండపేట నియోజకవర్గ వైసిపి పరిశీలకులు చల్లా ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి..

### .. కలెక్టరు డిఈవో డా. కే.మాధవీలత

**రాజమహేంద్రవరం :విశ్వం వాయిస్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ విదానం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి డా. కే.మాధవీలత అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలెక్టరు డిఈవో డా. మాధవీలత, జాయింట్ కలెక్టరు తేజ్ భరత్, డిఆర్వో నరశింహులు తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఎన్నికల సంఘం సరళతరం చేసిందని, ఉద్యోగి ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో ఓటరుగా నమోదైనా తాను విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతంలోని ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేసారు. ఎన్నికల విధుల్లో ఉన్న పీవోలు, ఏపీవోలు, పోలీసు సిబ్బంది, సెక్టార్ ఆఫీసర్లు, వీడియోగ్రాఫర్లు, ఎన్సీసీ, డ్రైవర్లు, ఇతర అధికారులు ఈ నెల 26 లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫాం–12ను తాము పనిచేసే ప్రాంతంలోని ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు. వాటిని అధికారులు వారి సొంత నియోజకవర్గానికి పంపుతారన్నారు. ఒక జిల్లాలో విధుల్లో ఉన్న ఉద్యోగికి మరో జిల్లాలో ఓటు ఉంటే తాను పనిచేస్తున్న జిల్లా కేంద్రంలోని ఫెసిలిటేషన్ సెంటర్లో ఈ పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకోవచ్చునని, ఇదే నిబంధన నియోజకవర్గాలకు కూడా వర్తిస్తుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో వినియోగించుకునేందుకు వీలుగా ఒక రోజు క్యాజువల్ లీవ్ను మంజూరు చేస్తున్నట్లు ఈసీ ప్రకటించిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఏవిధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలో చిత్రీకరించిన వీడియోద్వారా ఉద్యోగ సంఘ నాయకులుకు అవగాహన కల్పించారు.



**పోస్టల్ బ్యాలెట్ కోసం ఉపయోగించే ఫామ్స్ ..**

.. ఫామ్–12 డి.. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు పత్రం.. .. ఫామ్–13ఏ.. ఓటరు డిక్లరేషన్ .. ఫామ్– 13 బి.. కవరు లోపలి కవరు పోస్టల్ బ్యాలెట్ పెట్టాల్సిన కవరు...ఫామ్–13 సీ .. కవరు బి పైన ఉండే కవరు.. రిటర్నింగ్ అధికారికి తిరిగి పంపించాల్సిన కవరు.... ఫామ్..13బి కవరులో పోస్టల్ బ్యాలెట్, 13ఏ ఓటరు డిక్లరేషన్ పెట్టాలి... ఫామ్స్– 13 డీ పోస్టల్ బ్యాలెట్ వేసే సమయంలో ఓటరు పాటించాల్సిన విదానం ఉద్యోగి డిక్లరేషన్ ఫామ్ పై సంతకం చేయకపోవడం, డిక్లరేషన్ ఫామ్ లో బ్యాలెట్ పేపరు సీరియల్ నంబరు వేయకపోవడం డిక్లరేషన్ ఫామ్ పై గెజిటేడ్ అధికారి ధృవీకరణ లేకపోవడం ఓటేసిన పోస్టల్ బ్యాలెట్ ను 13 బి కవరులో పెట్టకపోవడం లేదా సరిగా సీలు వేయక పోవడం బరిలో నిలిచిన ఏ అభ్యర్థికి చెందకుండా పైన లేదా కింద మార్క్ చేయడం వంటి కారణాలు వలన పోస్టల్ బ్యాలెట్ తిరస్కరించ్ అవకాశం ఉందని, కావున పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు అందరూ పైన విదానాన్ని గుర్తుంచుకొని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్ భరత్, డిఆర్వో జి. నరశింహులు,ఎస్ డిసిఆర్ కృష్ణనాయక్, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి విజయానికి పట్టం కట్టండి



**ఏలేశ్వరం ,ప్రత్తిపాడు ,ఏప్రిల్ 24, విశ్వం వాయిస్ న్యూస్,,** మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం రాష్ట్రంలో ప్రజలందరూ వైసిపి విజయానికి పట్టం కట్టాలని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ని గెలిపించాలని ముద్రగడ పేర్కొన్నారు, ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో ముద్రగడ పద్మనాభం పర్యటించారు, ముద్రగడ వైసిపి కార్యకర్తలను, తన అభిమానులను కలిశారు ప్రత్తిపాడు నియోజకవర్గంలో తన తండ్రి, తన మంత్రిగా ఎంపీగా పనిచేసిన కాలములో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని ఈనాటికీ 20 సంవత్సరాల నుండి రాజకీయంగా పదవుల్లో లేనప్పటికీ నాతో ఉన్న అభిమానులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండడానికి ఇటీవల కాలంలో వైసీపీలో చేరానని నియోజకవర్గంలో వైసిపి విజయానికి కృషి చేయాలని ముద్రగడ పిలుపునిచ్చారు. మండలంలో గత 40 సంవత్సరాల నుండి తన కుటుంబంతో పరిచయం ఉన్న వ్యక్తులను స్వయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ముద్రగడ అభిమానులు వైసిపి నాయకులు ముద్రగడకు ఘనస్వాగతం పలికారు.



### సంత లో బి జే పీ, తెలుగుదేశం, జనసేన, అభ్యర్థుల

## గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం.

**చింతూరు విశ్వం వాయిస్ న్యూస్.25**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం నియోజకవర్గం చింతూరు మండల కేంద్రంలో బుధవారం సంతలో సార్వత్రిక ఎన్నికల పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి షాపుకు ప్రతి వ్యక్తిని కలిసి ఓటును అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి ,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డి వి రమణారెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు నోముల రామారావు, కట్టమ్ .ముత్తయ్య,బి జె పి విస్తారక్ సురేష్ రెడ్డి, కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తుర్రం చిన్న ముత్తయ్య ,శీలం తమ్మయ్య, గడ్డం సురేష్ చౌదరి ,కట్ట శంకర్ , శ్రీరామ్మూర్తి రెడ్డి , సాల్మన్ రాజు ,బాలకృష్ణ ,దూలయ్య ,వినోద్ కుమార్ సునీత ,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

### అభిమానుల నడుమ అట్టహాసంగా

## పరమట శ్యామ్ కుమార్ నామినేషన్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పరమట శ్యామ్ కుమార్ బుధవారం నామనేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఆయిన సమనస గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు.29 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ 2004, నుండి ఇప్పటికి వరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ప్రయత్నం చేస్తున్నారు శ్యామ్ కుమార్.ప్రతి సారి పార్టీ మీకు న్యాయం చేస్తుంది అంటూ బుజ్జగిస్తూ వచ్చింది.2024 కచ్చితంగా పార్టీ టికెట్ వస్తుంది అని ఎదురు చూశారు శ్యామ్ కుమార్ వర్గీయులు,2024 లో కూడా మళ్లీ టికెట్ దక్కకపోవడంతో నిరుత్సాహ పడ్డారు .చంద్రబాబు పార్టీలో ఉన్న అసంతృప్తులను పార్టీ టికెట్ కేటాయించిన అభ్యర్థులు కలుపుకుని పని చేయాలని ఆదేశించిన 29 సంవత్సరాలు నుండి ఒకే పార్టీలో ఉంటూ సీనియర్ నాయకుడు గా ఉన్న శ్యామ్ కుమార్ కలుపునే విషయంలో టీడీపీ అభ్యర్థి ఆనందరావు మొగ్గు చూపలేదు.పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తే పార్టీ అన్యాయం చేసింది అంటూ శ్యామ్ కుమార్ వర్గీయుల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని ఒత్తిడి తెచ్చారు. బుధవారం సమనస నుండి భారీ ఎత్తున ర్యాలీ తో నామనేషన్ దాఖలు చేశారు పార్టీ లకు అతీతంగా అధిక సంఖ్యలో శ్యామ్ కుమార్ కి మద్దతుదారులు తరలివచ్చారు.ఒక్కఅవకాశం ఇవ్వండి అమలాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా,అవినీతి లేని పాలన చేస్తా అంటూ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోలు పెద్దకాపు,యళ్ల జగ్గారావు,నల్లా ఏసుబాబు,బుడ్డిగ శ్రీను,శివగంగ శ్రీను తొత్తరమూడి సాయి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ నాయకులకు బలవంతంగా వైసిపి కండువా వేయడం అనేది దౌర్జన్యం

### మా నాయకుల ఎవరు పార్టీని వీడలేదు బండారు శ్రీను



**కొత్తపేట ఏప్రియల్ 24.విశ్వం వాయిస్ న్యూస్.**
జనసేన పార్టీ నాయకులకు బలవంతంగా వైసిపి కండువా వేయడం అనేది దౌర్జన్యం. జనసేన పార్టీ శ్రేణుల్ని టార్గెట్ గా చేసుకొని వారి బలహీనతలు తనకి అనుకూలంగా మార్చుకొని బలవంతంగా ఇలా పార్టీ కండువాలు కప్పే కార్యక్రమాలు జగ్గిరెడ్డి నీచపు రాజకీయాలు మానుకోవాలి.బండారు శ్రీనివాస్, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్.ఆత్రేయపురం మండలం పులిదిండి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కనుమూరి భగవాన్ రాజు కి బలవంతంగా వైసిపి కండువా కప్పడంతో అది సహించలేక భగవాన్ రాజు వాడపాలెంలోని బండారు శ్రీనివాస్ సమక్షంలో మరొక సారి జనసేన పార్టీ కండువా కప్పించుకోవడం జరిగింది. అయన మాట్లాడుతూ మాట్లాడాలి అని పిలిచి జగ్గిరెడ్డి బలవంతంగా నాకు ఇష్టంలేక పోయిన వైసిపి కండువా కప్పించారు. ఇది కావాలి వైసిపి వాళ్ళు చేసిన చర్య. నాకు జనసేన మీదే అభిమానం ఉంది. నేను జనసేనలోనే కొనసాగుతాను అని తెలియజేసారు.

## వరి కోతలకు కూలీల కొరత లేకుండా చర్యలు..ఎంపిడిఓ కృష్ణ మెహన్




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత దాళ్వా పంట కోతల సమయంలో రైతులు వ్యవసాయ కూలీలు అందుబాటులో లేక ఇబ్బంది పడే పరిస్థితి లేకుండా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు. మండలంలోని కొన్ని గ్రామాల రైతులు సమస్యలు చెప్తున్నందున వరి కోత యంత్రాలు వాడని చోట కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున ఎటువంటి కొత్త అభివృద్ధి పనులు ప్రారంభించ రాదని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ను ఆదేశించారు. ఏవైనా ప్రతి కూల వార్తలు, ఆరోపణలు వచ్చి రుజువైతే చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, వ్యవసాయ సహాయకులు గణేష్, కల్యాణి,విజయ, మేఘన ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ సంతోష్, స్పందన, కిరణ్, నవీన తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల చిరంజీవి కి క్షమాపణలు చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు. వాసిరెడ్డి




**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి ని విమర్శించే స్థాయి సజ్జల కు లేదని ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటూ ప్రజలను అష్టకష్టాలు పెట్టి జగన్మోహన్ రెడ్డి కేవలం సుమారు 70, మంది సలహాదారులుగా నియమించుకుని అందులో 20, మందికి కేబినెట్ హెూదా కల్పించి రాష్ట్రన్ని అన్నివిధాలా దోచుకుని తాడేపల్లి పేలస్ లో ధనాన్ని దాచుకుంటున్నారని విమర్శించారు చిరంజీవి లాంటి వ్యక్తి ని విమర్శించే అర్హత యావత్ రెడ్డి కులానికి లేదు చిరంజీవి కి భేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని లేకుంటే యవత్ ఒక ఆంధ్రప్రదేశ్ లోనే కాదు చిరంజీవిని అభిమానించి ప్రమించే ప్రతి ఒక్కరూ అందరి ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని హెచ్చరించారు, చిరంజీవి పెట్టిన భిక్షతో ఎదిగిన వ్యక్తులు కూడా ఖండించక పోవడం చాలా బాదా కరం అని వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. ఈ సమావేశంలో మాధవరపు పట్టాభిరామయ్య, నిరంజన్ నాయుడు, తిరుమల రావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, పామర్తి కోటేశ్వరరావు, గుర్రాల శ్రీనివాస్, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫీజిషియన్ ప్రోగ్రాం

**సీతానగరం,విశ్వం వాయిస్ న్యూస్ :**
తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం,సీతానగరం గ్రామాలలో డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న పేదవారికి అవసర మైన ముందులు అందించామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు,



వృద్ధులు, ఉబకాయం కలవారు ఇతర అనారోగ్యంతో బాధపడేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని మంచినీళ్లు ఎక్కువగా త్రాగాలని ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు వినియోగించాలని,బయటకు వెళ్ళేటప్పుడు టోపీ మరియు తెల్లని వస్త్రాలు ధరించాలని తెలియజేశారు.సుమారు 375 మందికి వైద్యసేవలు అందించామని డాక్టరు ఎన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజు ఎం.ఎల్. హెచ్ పి.లిజి, ఏ.ఎన్. ఎం. లు అమృత, వరలక్ష్మి, ఆశాలు దుర్గ షర్మిల కుమారి పాల్గొన్నారు.

## మాదిగలకు ఉజ్వల భవిష్యత్తు ఎన్డీఏ కూటమితోనే - చిన్నసుబ్బారావు మాదిగ

### - ఎమ్మార్పీఎస్ మద్దతు ఎన్డీఏ కూటమికే



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలోని మాదిగల ఉజ్వల భవిష్యత్తు ఎన్డీఏ కూటమితోటే సాధ్యమని ఉత్తరకోస్తా ఆంధ్రజిల్లాల అధ్యక్షులు ముమ్మిడివరపు చిన్నసుబ్బారావు అన్నారు. బుధవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో తెదేపా రాజానగరం ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మాదిగలకు పదవులు కన్నా ఏబిసిడి వర్గీకరణ మిన్నని ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నసుబ్బారావు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమికి మాదిగలందరం మద్దతు తెలుపుతున్నామన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి విజయానికి మాదిగలందరూ చిత్త శుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదిగల కన్నా ఎస్సీ లు ఒక శాతమే అధికంగా ఉన్నారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత మాదికులకు దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిందని, ఈ ఎన్నికల్లో మాదిగలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈనెల 29వ తేదీన ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరంలో మన పార్టీ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఏడు నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. రాజానగరం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి విజయానికి శ్రమిస్తామని, నియోజకవర్గంలో తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. బత్తుల, బొడ్డు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులను ఎన్డిఏ కూటమి సాదరంగా ఆహ్వానిస్తుందని ప్రజా సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి గాంధీ మాదిగ, కత్తి సోమరాజు మాదిగ, వేమగిరి నాగరాజు మాదిగ, వెంకట్రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అధికార వైసీపీకి ఘోర ఓటమి తప్పదు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్




**కాకినాడ సిటీ : విశ్వం వాయిస్ న్యూస్**
రానున్న ఎన్నికల్లో కూటమి చేతుల్లో అధికార వైయస్సార్ పార్టీ ఘోర పరావాని ఎదుర్కొనక తప్పదని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐదు కోట్ల మంది ప్రజలను గెలిపించేందుకే భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు , కుటమిగా ఏర్పడ్డాయని ఆయన తెలిపారు. జనసేన పార్టీకి సొంతంగా బలం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మూడు పార్టీలతో కలిసి ముందుకు నడవడం జరుగుతుందని తెలిపారు. 2019 లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మంచి అవకాశాన్ని కల్పించారని అయితే ప్రజలు అందించిన సహకారాన్ని విస్మరించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు. 32 కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి బేయిల్ పై తిరుగుతూ పాలన సాగించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. ఇటువంటి వ్యక్తి జైలుకెళ్లడం గ్యారంటీ అన్నారు.గంజాయి క్యాపిటల్గా కాకినాడ నగరం మారిపోయిందని, పెన్షనర్స్ పారడైజ్ గా, బెస్ట్ లివింగ్ సిటీ గా ఖ్యాతికెక్కిన కాకినాడ నగరంలో నేడు రౌడీ ఇజం పెరిగి ప్రజల ఆస్తులకు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో సహజ సిద్ధమైన సంపదకు కొదవు లేదని అయితే ఈ సంపదను నాయకులు తమ ప్రయోజనాల కోసం రిలయన్స్ ఓఎన్జిసి సంస్థలకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల జీవితాలను సుసంపన్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికార వైసిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్ పై పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. రాజకీయాలలో నిలకడలేని వ్యక్తులకు మనుగడ ఉండదని దానికి నిదర్శనం చలమలశెట్టి సునీలేనని అన్నారు. పదవికాంక్షతో పార్టీలు మారుతూ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయిన వ్యక్తి చలమల శెట్టి సునీల్ అని పవన్ కళ్యాణ్ అన్నారు. తనకు చలమలశెట్టి సునీల్ కు ఎటువంటి శత్రుత్వం గానీ విభేదాలు గానీ లేవన్నారు. ఈ సందర్భంలో తాను కాకినాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్ ను సూటిగా ప్రశ్నిస్తున్నానని దానికి సమాధానం సునీల్ చెప్పాలని కోరారు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వను అని చెప్పిన పార్టీతో అంటకాగటం ఎంతవరకు సమంజసం అన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గించిన వైసీపీతో నడవడం దారుణం కాదా అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడంతోపాటు ఎస్సీలకు ఉన్న 26 పథకాలను రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని సమర్థించడం ఎస్సీలను కించపరచడమే కదా అని పేర్కొన్నారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగాను కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగాను పోటీ చేస్తున్న తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాస్, వనమాడి కొండబాబు గెలుపు ఈ ప్రాంత ప్రజలకు కీలకం కానుందన్నారు. మే 13 తర్వాత రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు అన్నిచోట్ల విజయం సాధించి క్లీన్ స్వీప్ చేయడం సాధ్యం అన్నారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, కాకినాడ జనసేన పార్టీ నగర అధ్యక్షులు తోట సుధీర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య తదితరులు ఉన్నారు.

## దశాబ్దాల కాలంగా శానిటరీ రంగంలో పేరెన్నికగన్న శాంతి పైప్స్

### నూతన సొంత భవనంలో శాంతి పైప్స్ (ఎస్పీటిఎస్) షోరూం ప్రారంభం

**- విచ్చేసిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు - వ్యాపారం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించిన అతిధులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
దశాబ్దాల కాలంగా శానిటరీ రంగంలో పేరెన్నికగన్న శాంతి పైప్స్ ఇప్పుడు మరిన్ని హంగులతో సొంత భవనంలోకి మారింది.తవ్వా సత్యనారాయణ మూర్తి,తవ్వా రాజా, తవ్వా రిష్వంత్ రాజ్ సారధ్యంలో స్థానిక టి నగర్ కుమారి టాకీస్ పక్క సందు హిందూసమాజం రోడ్డులో అధునాతనంగా నిర్మించిన సొంతభవనంలో శాంతి పైప్స్ టైల్స్ అండ్ శానిటరీ(ఎస్పీటిఎస్) షోరూంని బుధవారం ఉదయం 10. 38నిలకు తవ్వా రాజా దంపతులు,రిష్వంత్ రాజ్ దంపతులు శాస్త్రోక్తంగా పూజలు జరపడంతో షోరూం ప్రారంభమైంది.ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు,వ్యాపార వాణిజ్య ప్రముఖులు,మిత్రులు శ్రేయోభిలాషులు విచ్చేసి, ఇప్పటివరకు వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగి ఖాతాదారుల పట్ల నమ్మకంతో ఉన్నత స్థితికి చేరారో అదేవిధంగా నూతన సొంత భవనంలో కూడా వ్యాపారం మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఎ.పి. ఐ.ఐ.సి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిరెడ్డి వాసు, దగ్గుబాటి హితేష్ చెంచురామ్,సిరా కంపెనీ డిజిఎం కోటగిరి వెంకట్రావు, సీనియర్ సేల్స్ మేనేజర్ పాలడుగు ప్రభాకర్, ఛాంబర్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ జవ్వా ర్ గారు, గౌరవ కార్యదర్శి మద్దుల మురళీకృష్ణ, క్రెడాయ్ రాజమండ్రి బ్రాంచి అధ్యక్షుడు మన్యం ఫణికుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ వెలుమూరి భీమశంకర్, ఛాంబర్ పూర్వాధ్యక్షులు బాలనాగు బలేష్ గుప్త,రెడ్డి రాజు, నిమ్మలపూడి గోవింద్,యెనుముల రంగబాబు, బూర రామచంద్రరావు, వై శ్రీనివాస్,సూరవరపు శ్రీనివాస కుమార్,సత్యవరపు గోకుల మురళి, పెంటపాటి సుభాష్, మండవల్లి శివ, తొంటేపు రామలింగస్వామి, డా బలభద్ర సురేష్ కుమార్, మన్యం నవీన్, ఘనశ్యాంలాల్ జవ్వార్, శిఘాకొల్లి సీతారామాంజనేయులు, మరుకుర్తి రవి, వెత్సా వెంకట సుబ్రహ్మణ్యం, శిఘాకొల్లి సూర్య మాణిక్య%శీ%, నాళం లోక విశ్వ కళ్యాణ్, బొండాడ ప్రభాత్, వక్కలగడ్డ త్రిమూర్తులు, చొడిశెట్టి వెంకన్న, పులవర్తి వెంకటేష్, అశ్విన్ జవ్వార్, బొలిశెట్టి చిట్టిబాబు, తీగల రాజా, మట్టే కాళీకృష్ణ, చిట్టూరి సీతారామరాజు, అనూప్ జైన్,కోట్ల కనకేష్, వంకాయల శ్రీనివాసరావు, గ్రంథి లక్ష్మీనారాయణ,కొయ్యల రమణ, గంధం కృష్ణ, మాటూరి సిద్ధార్థ,ప్లంబర్ శివ, ప్లంబర్ రవి,ఇంకా పలువురు ప్రముఖులు, వ్యాపార వేత్తలు, ఖాతాదారులు, ప్లంబర్లు, తదితరులు విచ్చేసారు. ఆహూతులకు తవ్వా సత్యనారాయణ మూర్తి, తవ్వా రాజా,తవ్వా రిష్వంత్ రాజ్ సాదర స్వాగతం పలికారు.

## ఈ ఆదివారం సాయంత్రం జీతెలుగు లో హనుమాన్ సినిమా

### - ప్రేమ, ధైర్యం,దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ చిత్రం వీక్షించండి




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జి తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ పాన్ ఇండియా సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్,డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోంది జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందిన హనుమాన్ ' చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరూ సిద్ధంగా ఉండండి. బుల్లితెరపై 'హనుమాన్' ఆగమనం ఈ ఆదివారం (ఏప్రిల్ 28) సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఆకట్టుకునే కథ, యాక్షన్ సిక్వెన్స్, హనుమంతు, మీనాక్షి (అమృతా అయ్యర్)ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదు. ప్రేమ, ధైర్యం, దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఈ వారాంతాన్ని మరింత స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను అందిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళు చెదిరే కిచెన్ ఐటెమ్స్ను బహుమతులుగా పొందవచ్చు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా.. మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే %ఖ=% కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చు. విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. అంతేకాదు హనుమాన్ జిగ్సా ఫజిల్ గేమ్ ని %ఓవవ్వశ్రీబస్త్రబష్ఘుఅబ-ఘఅ.ఓవవ5.షీఎ% కి లాగిన్ అయి ఇచ్చిన టైములోగా లెవల్స్ను పూర్తి చేస్తూ స్కోర్ బోర్డు లో లీడర్ గా నిలవండి ఇంకెందుకు ఆలస్యం వెంటన్ గేమ్ ఆడేయండి.

## ఆదిరెడ్డి శ్రీనివాస్పై వారి వ్యాఖ్యలు హాస్యాస్పదం

### - మీడియా సమావేశంలో దాస్యం ప్రసాద్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నమ్మించి మోసం చేసే నాయకులు ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్ జనసేన పార్టీ నాయకులు వైవిడి ప్రసాద్ అన్నారు.ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు రౌతు, పాలిక వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు.మోసం చేసేవారిలో వారిలో ముందు వరుసలో మాజీ ఎమ్మెల్యే, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాష్ రావు, వైఎస్ఆర్సిపి నాయకులు పాలిక శ్రీను ఉంటారన్నారు. రౌతు సూర్యప్రకాశరావు తమ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్లకు 2019 ఎన్నికల్లో నేను పోటీ చేయను, మేయర్ కు వెళతాను, మీరే పోటీ చేయండని నిడదవోలు కోటసత్తెమ్మ తల్లీ వద్ద ప్రమాణం చేసి మాట తప్పరని ఆరోపించారు. ఇచ్చిన మాట తప్పేవాడు రౌతు అయితే... మాట్లాడడం చేతకాని వాడు పాలిక శ్రీను అని అన్నారు. వారి మాటలను ప్రజలు ఇంక నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నీ మాటలను ప్రజలు ఇక నమ్మరు. ప్రజలు ఆదిరెడ్డి కుటుంబాన్ని ఆశీర్వదించి 2019 ఎన్నికల్లో రు 32 వేలు మెజార్టీ ఇచ్చి రౌతును ఓడించారన్నారు. ఖాళీగా ఉన్న రౌతు కు ఇన్నేళ్ల తరువాత మున్నాళ్ల ముచ్చటగా రుడా ఇచ్చారని పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఒక స్థలాన్ని రౌతు కబ్జా చేసినట్టు ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. రౌతు, పాలికల మేకపోతు గాంభీర్యానికి ఎవరు భయపడరన్నారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ఓటమి తప్పదన్నారు. భరత్ ఓటమి.. ఆదిరెడ్డి గెలుపు ఖాయమన్నారు. గెలుపు వారికి తథ్యమని... మెజార్టీ కోసం చూస్తున్నామన్నారు. పాలిక రాజకీయ వ్యభిచారన్నారు. టికెట్ తీసుకుని వెళ్లి పోవాల్సింది ఆదిరెడ్డి కాదని, మార్గాని భరత్, వైఎస్సార్సీపీ నాయకులని అన్నారు. పాలిక వెంకటేశ్వర మార్కెట్ లో ఏం చేసాడో... ఆవ భూమి ఇళ్ల పంపిణీలో ఏం చేసాడో బయట పెట్టమంటారా అని అన్నారు. తస్మాత్ జాగ్రత్త అధికారంలోకి వచ్చేది తామేదని... ఇక్కడి నుంచి పారిపోయేది వారేనన్నారు. టీడీపీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## టెన్తో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి అభినందన



**కపిలేశ్వరపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పదోవరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కబర్చి పాఠ శాలలో ప్రథమస్థానం పొందిన విద్యార్థికి బుధవారం పలు అభినందించారు. కపిలేశ్వర పురం మండలం కాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అదపాక స్వామి వరణ్ కుమార్ ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి 529 మార్కులు సాధించి పాఠశా లలో ప్రథమస్థానంలో నిలిచారు. తండ్రి వీరవెంకట సత్యనారాయణ. తల్లి సత్యవేణి ప్రోత్సాహంతో ఉపాధ్యాయుల సహకారంతో తాను పాఠశాల ప్రథమస్థానంలో నిలిచి నట్లు చెప్పాడు. విద్యార్థిని పాఠశాల హెచ్ఎం ఎం.ముత్యాలరావు, ఉపాధ్యాయులు అభినందిచారు.

## కాకినాడ ఎన్.డి.ఎ. ఎంపీ అభ్యర్థి తంగెళ్ళకు మద్దతుగా ర్యాలీ

### 400 బైకులతో చేబ్రోలు టు కాకినాడ జ్యోతుల ర్యాలీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ పార్లమెంటరీ నియోజవర్గం ఎన్.డి.ఏ. అభ్యర్థిగా పోటీ చేసిన తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ కార్యక్రమానికి ఆయనకు మద్దతుగా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామం నుంచి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. జిల్లా జనసేన కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు నేతృత్వంలో చేబ్రోలులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల జండాలను ఊపి జ్యోతుల శ్రీనివాస్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం 400 బైకులతో కాకినాడలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులతో కలిసి కాకినాడలోని తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాసు నివాసానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడారు. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం ఎన్.డి.ఏ. కూటమి తరఫున జనసేన పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాసును ఎంపీగా గెలిపించుకుంటే కేంద్రంలోని భారత జాతీయ పార్టీతో మైత్రి వల్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో అనేక కంపెనీల స్థాపన జరిగి మన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ భారతదేశంలోనే అత్యంత ప్రముఖ పారిశ్రామికవేత్తని, ఇప్పటికే దేశ, విదేశాల్లో టీ టైమ్స్ అధినేతగా 25,000 మందికి ఉపాధిని కల్పించిన ఘనత తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాసుకు సొంతమని జ్యోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమాకుల వీరబాబు, ఓరుగంటి నాగేశ్వరరావు, వెలుగుబంటి దొరబాబు, జల్లిగంపల శ్రీను, ఓరుగంటి రాంబాబు, అలం దొరబాబు, దమ్ము చిన్నా, గంటా గోపి, ఓరుగంటి సత్తిబాబు, మేడిబోయిన సత్తిబాబు, గొల్లపల్లి శివబాబు, ఇంటి వీరబాబు, కందా శ్రీనివాస్, అయివిల్లి శ్రీను, మేడిబోయిన శ్రీను, కొప్పల చక్రదర్, జ్యోతుల రాంబాబు, యండపల్లి నరేష్, విప్పర్తి శ్రీను, పెదపాటి కామరాజు, ములగపాటి ప్రకాష్, విప్పర్తి యోహన్, జ్యోతుల గొపి, జీలకర్ర భాను, నేమాల కన్నయ్య, కోలా నాని, జ్యోతుల వీరబాబు, విజయనగరం, దుర్గాడ, చేబ్రోలు, కొడవలి తదితర గ్రామాల జనసేన నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ స్వతంత్ర అభ్యర్థిగా కర్రి గోపాలకృష్ణ నామినేషన్ దాఖలు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక సర్వవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన కర్రి గోపాలకృష్ణ స్వతంత్ర కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారు. మద్దతుదారులు, బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీగా ఆర్వో కార్యాలయానికి తరలి వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్ కు రెండు సెట్ల నామినేషన్లు గోపాలకృష్ణ సమర్పించారు. ఈ సందర్భంగా కర్రి గోపాలకృష్ణ మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని ప్రజలకు నేను సుపరిచితుడునని, గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగానన్నారు. ఐనా ఆ పార్టీలలో శెట్టిబలిజ వర్గానికి న్యాయం జరగలేదని, తమ జాతికి రాజ్యాధికారం చేపట్టే విధంగా ఆలోచనతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు. బీసీ, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొల్లంగి వేణు గోపాల్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అమలాపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ కి సిద్ధమైన జంగా గౌతమ్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించడానికి కలెక్టర్ ఆఫీస్ కి చేరుకున్న శ్రీజంగా గౌతమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ మెంబర్స్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, సిపిఐ, సిపిఎం, నాయకులు కే. సత్తిబాబు, కారం వెంకటేశ్వరరావు, పిసిసి ఉపాధ్యక్షులు ముషణి రామకృష్ణ, కొత్తూరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి సెక్రెటరీ మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఆరిఫ్, పిసిసి అధికార ప్రతినిధి గెద్దం సురేష్ బాబు, అమలాపురం అభ్యర్థి అయితా బత్తుల సుభాషిణి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడుపూడి శ్రీను, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటి ప్రవీణ్ కుమార్, ములపర్తి మోహన్రావు తదితరులు

## అమలాపురం ఎమ్. పి అభ్యర్థి నామినేషన్ లో పాల్గొన్న నల్లా పవన్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయుచున్నా గంటి హరీష్ మాధుర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ నల్లా పవన్ కుమార్ పాల్గొన్నారు.

## యోగా నేర్చుకున్న పిల్లలచే తల్లిదండ్రులకు వందనం కార్యక్రమం ,,




**ఏలేశ్వరం, ఏప్రిల్ 24 ,విశ్వం వాయిస్ న్యూస్,,**
కాకినాడ జిల్లా ఏలేశ్వరం శివాలయం వద్ద ఉన్న పరమేశ్వర పిరమిడ్ దగ్గర యోగా గురువు రాజశేఖర్ మాస్టారు ఆధ్వర్యంలో యోగా నేర్చుకున్న పిల్లలచే తల్లిదండ్రులకు వందనం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కానవారం యోగా చైతన్య ట్రస్ట్,గోదావరి బ్రాంచ్ మేనేజర్ డి.యస్.యన్.రాజు,శరణ్య శ్రీను,శిష్టా మూర్తి,నోమ్సు రాజు, యోగా గ్రూప్ సభ్యులు పాల్గొని యోగా విశిష్టతను గూర్చి, పిల్లలకు తల్లి దండ్రులు నేర్పాల్సిన మంచి అలవాట్లు గురించి తల్లిదండ్రులకి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గ్రూప్ సభ్యులు మరియు పిల్లలు తల్లిదండ్రులచే శరణ్య శ్రీనుని యోగా గురువులు రాజశేఖర్ మాస్టారు,రాజు మాస్టారు,శిష్టా మూర్తిని ఘనంగా సన్మానించారు.

## కూటమి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా వచ్చిన అభిమానులు ఎన్డీఏ నాయకులు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
గంటి హరీష్ మాధుర్ నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని బయటికి వచ్చి మీడియా మిత్రులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కుంటి పడిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని మా నాన్న సిఎంసి బాలయోగి ఉండగా చేసిన అభివృద్ధి మాత్రమే ఈ కోనసీమలో ఎక్కువగా కనిపిస్తుందని తరువాత వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా ఏ విధమైన అభివృద్ధి పనులు చేయలేదని తర్వాత వచ్చిన ఎన్డీఏ గవర్నమెంట్ లో మొదలుపెట్టిన అభివృద్ధి పనులు వైసీపీ గవర్నమెంట్ వచ్చిన తర్వాత మొత్తం ఆపివేసిందని ఆయన ఆరోపించారు కోనసీమకు రైలు రావాలని జిఎంసి బాలయోగి ఎంతో కృషి చేశారు ఆయన మొదలుపెట్టిన రైల్వే పనిని నేను పూర్తి చేస్తానని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు నా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తలకు జన సైనికులకు బిజెపి కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రతి కుటుంబ సభ్యులకు నేను రుణపడి ఉంటాన ని హరీష్ బాలయోగి తెలియజేశారు ఇంకా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా ఈ ఐదు సంవత్సరాలు మీ ముందు తిరుగుతూ గవర్నమెంట్ చేసిన తప్పులు ఎప్పటికప్పుడు ఎండ గడుతూ ప్రజల మధ్యనే ఉన్న నన్ను ఈ ఏడు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నాను ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు జనసేనా నాయకులు నల్లా శ్రీధర్ బిజెపి మాజీ ఎమ్మెల్యే అయ్యాజి వేమ నంబూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు




## వై.ఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా చంద్రబాబుని సిబిఐ చార్జ్ షీట్లో చేర్చాలి

- ప్రపంచంలో చంద్రబాబు కంటే మోసకారి ఎవరూ ఉండరు - మాజీ పార్లమెంటు సభ్యులు జివి హర్ష కుమార్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమహేంద్రవరం స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలో అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యులు జి.వి హర్షకుమార్ పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వర్గీయ వై.యస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయి చంద్రబాబునాయుడు అని కచ్చితంగా సిబిఐ తన చార్జ్ షీట్ లో చంద్రబాబు నాయుడుని కూడా చేర్చాలి.వైఎస్ ఇంట్లో గొడవలు గురించి చంద్రబాబు నాయుడుకి ముందుగానే సమాచారం ఉంది. అప్పటి ఇంటిలిజెన్స్ డిఐజి పూర్తి వ్యవహారంపై అవగాహన ఉంది. ప్రపంచంలోనే అత్యధిక ఫోన్ ట్రైపింగ్ సాఫ్ట్వేర్ ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేసింది.సునీత, షర్మిల జగన్మోహన్ రెడ్డిని ఎంతైతే తప్పుపడుతున్నారో చంద్రబాబు నాయుడు కూడా అదే రకంగా ప్రశ్నించాలి.హత్య జరిగిన వెంటనే హార్ట్ ఎటాక్, లేదు హత్య అని కుటుంబం. మీడియాకి వివరించి నటువంటి విషయాన్ని హైలెట్ చేస్తున్నారు.నిజానికి వైయస్ వివేకానందరెడ్డి ఈ రాష్ట్రానికి చెందినటువంటి ఒక మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు ఒక ముఖ్యమంత్రి తమ్ముడు. అలాంటి ఘటన జరిగినప్పుడు అప్పటి టీడీపీ ప్రభుత్వం నిజంగా నేరం జరిగి ఉంటే కుటుంబానికి కన్నా ముందే ప్రెస్ మీట్ పెట్టాలి కదా..అని అన్నారు.ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలు అమలాపురం ఎంపీ అభ్యర్థులుగా ఏ పార్టీ సరైన అభ్యర్థులను పెట్టలేదు. ఎన్నికల్లో అత్యధికంగా డబ్బు,మద్యాన్ని నమ్ముకుని రాజకీయ పార్టీలు ఎన్నికలు చేస్తున్నాయి.రాష్ట్రంలో టిడిపి,వైసిపి ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన దళితులపై దాడులు కొనసాగుతూనే ఉంటున్నాయి. రాజమండ్రిలో ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే కలిసి ఇసుక మాఫియా ద్వారా కోట్ల అధిరూపాయలు దోచుకుంటున్నారు. ప్రపంచంలో ఈ దేశంలో చంద్రబాబు కంటే మోసకారి ఎవరూ ఉండరు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో చంద్రబాబు, జగన్ ఇద్దరు కూడా మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు బినామీలకు సీట్లు ఇప్పించేందుకు పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నాడు. పవన్ కళ్యాణ్ తో కలిసి ప్రయాణం చేయాలని అనుకున్నాను. అతని సిద్ధాంతాలు వేరే రీతిలో ఉన్నాయి,రాజకీయాలు రోజురోజుకీ కలుషితం అయిపోతున్నాయి.అప్పట్లో చంద్రబాబునాయుడు, ఇప్పుడు జగనన్న విద్యాదీవన పథకంలో విద్యార్థులకు కోట్లది రూపాయలు బకాయి ఉన్నారు.రాష్ట్రంలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందని అనుకోవడం లేదు.త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ సాఫ్ట్వేర్ ఉపయోగించి ఫోన్ టాపింగ్ చేసిందో కూడా నేను మీడియా ముందుకి తీసుకుని వస్తా..అలాగే రేపు 25న రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తాను అని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాం... నగరాన్ని అభివృద్ధి చేస్తాం

- 48వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ -



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
త్వరలో జరగనున్న ఎన్నికల్లో తాను తప్పకుండా ఎమ్మెల్యేగా విజయం సాధించి నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన –బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.స్థానిక 48వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులు కానేటి ప్రభుదాస్, అజ్జరపు రమేష్, కానేటి కృపామణి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ లు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణలతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరిని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో పాటు రాజమండ్రి అభివృద్ధికి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతో ముద్రించిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు అందచేసి వివరించారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది కూటమేనని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపడుతుందని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏనాడో బాటలు వేసిందని, జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా కష్టాలు పడ్డారన్నారు. వైకాపా పట్ల ప్రజల్లో చాలా వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నగరంలో చేసిన సుందరీకరణను అభివృద్ధి అని చెప్పుకుంటూ వైకాపా అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రజలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే శాశ్వతంగా నిలిచి ఉండాలి కానీ గాలి వానకు కొట్టుకుపోకూడదన్నారు. మంచి చేసేది ఎవరు... చెడు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి అధికారం ఇచ్చి వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల పట్ల వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం

- మీడియాతోఆంధ్రా పెన్షనర్ల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయన్,పెద్దన్నగౌడ్




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆంధ్రా పెన్షనర్ల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పి.సుబ్బరాయన్, బి.పెద్దన్నగౌడ్ ఆకాంక్షించారు.సూర్య హోటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సకాలంలో వారికి జీతాలు, పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బందులపాలు చేశారని మండిపడ్డారు.నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా తమకు రావలసిన బకాయిలు ఇవ్వలేదని, మెడికల్ బిల్లులు రావడంలేదు, సంవత్సరాల తరబడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని విమర్శించారు.17 లక్షల ఓట్లు ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఈసారి టీడీపీ కూటమిని గెలిపించుకుంటారని చెప్పారు.తమ సర్వీసులో జగన్ లాంటి అధ్వాన ముఖ్యమంత్రిని చూడలేదని, ఇలాంటి సీఎం ఈ రాష్ట్రానికి అవసరం లేదన్నారు.చంద్రబాబు 72 శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టుకు జగన్ గ్రహణం పట్టించారని,76 శాతం పూర్తయిన రాజధాని అమరావతిని నాశనం చేశారని సుబ్బరాయన్, పెద్దన్నగౌడ్ ధ్వజమెత్తారు.జగన్ నుంచి రాష్ట్రాన్ని రక్షించుకునేందుకు ఈ ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని తమ ఆంధ్రా పెన్షనర్ల పార్టీ నిర్ణయించిందని వారు తెలిపారు.ప్రజలు కూడా జగన్ నుకు బుద్ధి చెప్పి, వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని సుబ్బరాయన్, పెద్దన్నగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూటమికి మద్దతుగా పోస్టర్ ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో ఆంధ్రా పెన్షనర్ల పార్టీ కార్యదర్శి పి.సత్యనారాయణమూర్తి,కోశాధికారి టి.నాగభూషణం,సంయుక్త కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చినకొండేపూడి గ్రామంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన కొండేపూడి గ్రామంలో 50 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీ లోకి చేరడం జరిగింది. వారికి రాజానగరం నియోజకవర్గం ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

## టెన్త్ ఫలితాల్లో మండల పరిధిలో మొదటి ర్యాంక్ సాదించిన సంపత్ నగరం హైస్కూల్ విద్యార్థులు




**రాజానగరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం సంపత్ నగరం హైస్కూల్ విద్యార్థులు టెన్త్ పలితాల్లో ప్రతిభను చాటారు.సంపత్ నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లోశెట్టి రేఖా రామ్ చరణ్ తేజ 571 మార్కులతో రాజానగరం మండల పరిదిలో మొదటి ర్యాంక్ సాదించిన విద్యార్థిగా నిలిచాడు.అదే పాఠశాలకు చెందిన భరో విద్యార్థి వీరలీలా కైలాస 554 మండల పరిదిలోమూడవ ర్యాంక్ సాదించాడు అదే విదంగా పాఠశాలలో 83 శాతం ఉత్తీర్ణత సాదించడంలో విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.పాఠశాల విద్యాకమిటి చైర్మన్ మెండి నాగబాబు, సర్పంచ్ పెఃటగట్ల రామకృష్ణ, ఎమ్ పి టి సీ సభ్యులు యాళ్ళ సదా నంద కిషోర్ తదితర గ్రామ పెద్దలు పలువురు విద్యార్థులను ఉపాధ్యాయులును అబినందించారు. ప్రధానోపాధ్యా యులు ఎస్ ఎల్ వి రమేష్, క్రుషిని, ఉపాధ్యాయుల శిక్షణను గ్రామ పెద్దలు తల్లితండ్రులు అభినందించారు.

## అడుగడుగునా జననీరాజనాలతో జోరుగా సాగుతున్న టిడిపి ,జనసేన, బిజెపి, ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మేల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించండని అభ్యర్దించిన రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి, నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ బత్తుల వెంకటలక్ష్మి , యువజన నాయకులు తోట పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి నీరుకొండ,,



**ఏలేశ్వరం, ఏప్రిల్ 24, విశ్వం వాయిస్ న్యూస్,,**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ ఏ, అభ్యర్థి నీరుకొండ వీరవేంకట సత్యనారాయణఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు, ఈ రోజు ప్రచారం లో భాగంగా రౌతులపూడి మండలం బంగారయ్యపేట శృగవరంమెరక ఛామవారం పల్లపు ఛామవరం,గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వస్తే యువతకు, రైతులకు, అన్ని వృద్ధులకు అన్ని వర్గాలవారికి మంచి జరుగుతుందని నీరుకొండ అన్నారు. కాంగ్రెస్ పార్టీచేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాకినాడ ఎంపీ,అభ్యర్థి గా ఎం, ఎం, పళ్ళం రాజు ను ఎం,ఎల్,ఎ,అభ్యర్థి గా నన్ను మీ రెండు ఓటులను అస్తం గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిసిసి, మెంబెర్ ధర్నాలకోట శ్రీను, ఓ, బి, సి,కో ఆర్డనేటర్ కొల్లు వీర గణేష్,
ఎస్, సి,సెల్ చైర్మెన్ మోయ్యేటి సూర్యప్రకాశరావు, కాకినాడ జిల్లా ఉపాధక్షలు కోప్పనా కోటేశ్వరరావు, రాష్ట్ర ఎస్, సి, సెల్ కో ఆర్డనేటర్ వై,కుమారి, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు మోయ్యేటి నారాయణ,ఏలేస్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరణం శ్రీనివాస్, తాతపూడి జార్జి రాజు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ విద్వేష విషంపై ప్రపంచం ఏమంటోంది?

మతాన్ని పార్టీ ప్రయోజనాలకు వాడుకోవడం, ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. అయితే, కొద్దిరోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిందిదే! రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గన్న ఆయన బహిరంగంగానే విద్వేష వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టారు. ఈ వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి పలువురు తీసుకెళ్లినా వీసమంత ఫలితం లేదు. మీడియా ప్రతినిధులు ప్రశ్నించినా పెదవి విప్పడానికి ఎన్నికల సంఘం నిరాకరించింది. నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని అమలు చేయాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న వైఖరి ఇది! మరోవైపు రాజస్థాన్‌లో ఏం జరిగిందో%ా% మోడీ ఏం మాట్లాడారో ప్రపంచం చెబుతోంది. అంతర్జాతీయ మీడియా ఒక్క మాటలో 'మోడీ విషం చిమ్మారు' అని ఘోషిస్తోంది. మోడీ ప్రసంగాన్ని, దానికి దారి తీసిన పరిణామాలను కథలు, కథలుగా ప్రచురిస్తోంది. అధికారం కోసం పాతబడిన, అనాగరికమైన ముస్లిం, వ్యతిరేక విద్వేష వ్యూహాన్ని తెరమీదకు తీసుకురావడాన్ని ఈసడించుకుంటోంది.

### పాత విద్వేషం : అల్ జజీర

'ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాత ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టడానికి మొగ్గుచూపారు. ఇది ఆయన ప్రచార వ్యూహంలో వచ్చిన మార్పును సూచిస్తోంది' అని అల్ జజీర పేర్కొంది. ' భారత ఎన్నికల కోడ్ ప్రకారం పార్టీలు, రాజకీయ నాయకులు మత, కులపరమైన విభేదాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదు. అయితే, ఎన్నికల అధికారులు, ప్రభుత్వ నిఘా సంస్థలు ప్రధాని ప్రసంగాన్ని పట్టించుకోలేదు. ఈ సంస్థలు చాలా నిదానంగా పనిచేస్తాయన్న ఫిర్యాదులు చాలా కాలంగా ఉన్నాయి. అధికార పక్షంపై వచ్చే ఫిర్యాదుల విషయంలో మరింత నెమ్మదిగా వీటి పని ఉంటుంది.' అని కూడా ఆ సంస్థ పేర్కొంది. ముస్లింలపై విషం చిమ్మడంలో బిజెపికి ఉన్న గత చరిత్రను కూడా ఆ సంస్థ ప్రస్తావించింది. దేశంలో ఉన్న ముస్లింలను బయటి వ్యక్తులుగా, చొరబాటుదారులుగా బిజెపి ప్రచారం చేస్తున్న తీరును వివరించింది. బిజెపితో పాటు దాని భాగస్వామ్య పక్షాలు చాలా కాలంగా భారతీయ ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటారంటూ ప్రచారం చేస్తున్నారని, ఫలితంగా భవిష్యత్తులో హిందువుల కంటే ముస్లిం జనాభా పెరిగిపోతుందని చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపింది. నిజానికి భారత దేశంలో ముస్లింల సంతానోత్పత్తి రేటు ఇతరుల కన్నా వేగంగా పడిపోతున్న తీరును, ప్రభుత్వ డేటా ప్రకారమే మూడు దశాబ్దాల కాలంలో సగానికన్నా పడిపోయిన అంశాన్ని ఆ సంస్థ వివరించింది.



ఇస్లామోఫోబియోతో హింస : సిఎన్ఎన్

గత దశాబ్ధకాలంలో మోడీ, బిజెపి రెచ్చగొడుతున్న ఇస్లామోఫోబియా అతి పెద్ద లౌకిక ప్రజాస్వామ్య దేశంలో ఘోరమైన మత ఘర్షణలకు దారి తీసిందని సిఎన్ఎన్ పేర్కొంది. 'హిందూ జాతీయవాద విధానాలతో దేశాన్ని మత విభజన దిశగా బిజెపి నడిపిస్తోంది. వాక్‌చాతుర్యంతో చాలా కాలంగా ఈ పనిని చేస్తోంది.' అని వివరించింది.

### స్వాతంత్ర్య స్ఫూర్తికి భిన్నంగా : వాషింగ్టన్ పోస్టు

లౌకిక, బహుళ సాంస్కృతిక, ప్రజాస్వామిక దేశాన్ని తీర్చి దిద్దాలన్న స్వాతంత్ర్య స్ఫూర్తికి భిన్నంగా భారత దేశ గుర్తింపును హిందూ దేశంగా మార్చడానికి మోడీ పార్టీ పనిచేస్తోందని వాషింగ్టన్ పోస్టు ప్రచురించింది. స్వాతంత్ర్యం అనంతరం మొదటి, రెండవ తరం నాయకులు కూడా సెక్యులరిజాన్నే కోరుకున్నారని, బిజెపి దానికి భిన్నంగా మతతత్వాన్ని బలంగా ముందుకు తీసుకువచ్చిందని పేర్కొంది. మోడీ పాలనలో ముస్లింలపై మూకుమ్మడి దాడులు, హత్యలు, మసీదుల విధ్వంసాలు, ముస్లింల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపింది.

### ప్రపంచ వేదికలపై ఈ భాష మాట్లాడలేదు : న్యూయార్క్ టైమ్స్

ముస్లింలను ఉద్దేశించి మోడీ చేసిన వ్యాఖ్యల పట్ల న్యూయార్క్ టైమ్స్ విస్మయం ప్రకటించింది. పలు ప్రపంచస్థాయి వేదికల్లో మోడీ చేసిన ప్రసంగాలను గుర్తు చేసుకున్న ఆ పత్రిక 'ఆ వేదికలపై మోడీ ఇలా మాట్లాడలేదు, ఇటువంటి భాషను వాడలేదు. రాజస్థాన్‌లో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచంలో ఆయనకు ఉన్న ఇమేజికి భిన్నమైనది' అని పేర్కొంది.

# రోజూ మనం ఎంత నీరు తాగాలి?

వేసవిలో చిన్నా, పెద్ద తగినంత నీరు తాగాలి. దాహం వేసినప్పుడు దప్పిక తీర్చుకోవడం కాదు. తరచూ కొంత పరిమాణంలో నీటిని తాగుతూ ఉండాలి. ఇలా చేస్తూ ఉంటే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల సంభవించే అనేక సమస్యల నుంచి బయటపడొచ్చు. అయితే శరీరానికి తగినంత హైడ్రేషన్ ఎందుకు అవసరం? శరీరానికి ఎంత నీరు అవసరం? నీటి ప్రయోజనాలు నీరు తాగడానికి ఆసక్తి లేనప్పుడు ఏం చేయాలి? వంటి విషయాలపై కనీస అవగాహన పెంచుకోవాలి.

### నీరు ఎందుకు తాగాలి?

వేసవి కాలంలో చెమట ద్వారా శరీరం నుండి చాలా నీరు బయటికి పోతుంది. దీంతో శరీర సమతుల్యతకు అవసరమైన ఎలక్ట్రోలైట్‌లను కోల్పోతుంది. ఎలక్ట్రోలైట్‌లు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, చల్లబరచడం అనే సహజ ప్రక్రియలో ఉపయోగపడతాయి. వీటిని కోల్పోవడం అంటే శరీరం వేడెక్కి, విపరీతమైన అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. సమయానికి చికిత్స చేయకపోతే ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావచ్చు. కోల్పోయిన నీటిని శరీరానికి తిరిగి అందించాలన్నా, నిర్జలీకరణాన్ని నివారించాలన్నా తగినంత నీటిని తీసుకోవడం అవసరం.

### ఎంత నీరు తాగాలి?

వ్యక్తులు వారి వయస్సు, బరువు, లింగం, అనారోగ్యాలను బట్టి వేర్వేరు కొలతల్లో నీరు తీసుకోవాలి. ఎవరికి ఎంత నీరు కావాలి? రోజుకు ఎంత నీరు అవసరమో చూద్దాం.
పిల్లలు వయసుల వారీగా.. (రోజుకు)

4 - 8 ఏళ్ల మధ్య వయస్సు : 5 నుండి 6 గ్లాసులు లేదా 1000-1200 మి.లీ
9 - 13 ఏళ్ల మధ్య వయస్సు :7 నుండి 8 గ్లాసులు 1400 నుండి 1600 మి.లీ
14 - 18 ఏళ్ల మధ్య వయస్సు : 8 నుండి 11 గ్లాసులు లేదా 1600-2200 మి.లీ

### పెద్దలు వయసుల వారీగా.. (రోజుకు)

మహిళలు (19, అంతకంటే ఎక్కువ వయసు) : 8-10 గ్లాసులు లేదా 1600 -2000 మి.లీ
పురుషులు (19, అంతకంటే ఎక్కువ వయసు): 8-13 గ్లాసులు లేదా 1600 - 2600 మి.లీ
పాలు ఇచ్చే స్త్రీలు: 10-15 గ్లాసులు లేదా 2000 నుండి 3000 మి.లీ
గర్భిణీలు: 10-11 గ్లాసులు లేదా 2000-2200 మి.లీ
మూత్రపిండ వ్యాధులు, మూత్ర నాళాల రుగ్మతలు లేదా ఇతర రుగ్మతలు ఉన్న వ్యక్తులు- వైద్యులు సూచించినట్లు నీటిని తీసుకోవాలి. ఈ పరిమాణం కూడా వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మూత్రం రంగు ముదురు పసుపు రంగులోకి మారడం నీటిని తక్కువగా తీసుకోవడానికి సంకేతం. కాబట్టి తగినంత నీటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి.

### నీటి ప్రయోజనాలు

తరచూ తగినంత నీటిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కాకుండా ఉంటుంది. మలబద్ధకం బాధల నుంచి ఉపశమనం కలుగుతుంది. కిడ్నీలోని టాక్సిన్‌లను బయటకు పంపుతుంది. మొటిమలు, ఇతర చర్మ సమస్యల సంభవనీయతను తగ్గించవచ్చు. జీర్ణక్రియ ప్రక్రియకు తోడ్పడుతుంది. స్పష్టమైన, హైడ్రేటెడ్ ఛాయను ఇస్తుంది. శరీర ఉష్ణోగ్రత, రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ (సోడియం, పొటాషియం) సమతుల్యతను కాపాడుతుంది మూత్రాశయంలో బాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. కణజాలం, అవయవాలను రక్షిస్తుంది. అయితే ఈ నీటిలో దాదాపు 20 శాతం నీరు అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలు ద్వారా కూడా పొందవచ్చు.





వండ్ల

### నీరు తాగడానికి ఆసక్తి లేదా?

కొంతమందికి దాహం వేస్తే తప్ప మిగతా సమయంలో నీరు తాగే అలవాటు ఉండదు. ఈ అలవాటు అంత మంచిది కాదు. తగినంత హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడం చాలా కష్టం. ఈ సమస్యను బయటపడాలంటే నీటి శాతం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.

**మజ్జిగ :** వేసవిలో శరీరాన్ని చల్లగా, హైడ్రేట్‌గా ఉంచడంలో మజ్జిగ బాగా సహాయపడుతుంది.

**నిమ్మరసం :** ఒక చల్లని గ్లాసు నిమ్మరసం రిఫ్రెష్, హైడ్రేటింగ్, శరీరానికి అవసరమైన విటమిన్ సిని కలిగి ఉంటుంది.

**కొబ్బరి నీరు :** లేత కొబ్బరి నీరు ఒక అద్భుతమైన బాడీ ఎలక్ట్రోలైట్ బ్యాలెన్సింగ్ ద్రావణం.

**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో మన శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి అవసరమైన అనేక యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ప్రతిరోజూ మితమైన పరిమాణంలో తీసుకుంటే ఇది హైడ్రేషన్‌కు బాగా సహాయపడుతుంది.



**రసాలు :** సీజనల్ పండ్ల రసాలు అన్ని పోషకాలను కలిగి ఉంటాయి. తగినంత మొత్తంలో నీరు త్రాగలేని వారికి ఇది మంచి ప్రత్యామ్నాయం. (మధుమేహం లేని వారికి). శరీరంలోని అన్ని అవయవ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి తగిన పరిమాణంలో నీరు తాగడం చాలా అవసరం.

# పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పునరుద్ధరించాలి !- సిఇసికి ఏచూరి లేఖ



పశ్చిమ త్రిపురలో పోలింగ్ అవకతవకలపై మరో లేఖ

న్యూఢిల్లీ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారం రెండు లేఖలు రాశారు. కేరళకు చెందిన పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని కోరుతూ ఒక లేఖ, పశ్చిమ త్రిపుర నియోజకవర్గంలో ఎన్నికల అక్రమాలకు సంబంధించి మరో లేఖ రాశారు. విధి నిర్వహణలో భాగంగా తమ సొంత రాష్ట్రానికి వెలుపల ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న కేరళకు చెందిన పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ ఏచూరి ఒక లేఖ రాశారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తమకు ఓటు వేసే హక్కు లేదని తెలుసుకుని వారు తీవ్రంగా బాధపడుతున్నారు. కేరళ అసెంబ్లీకి 2021లో జరిగిన ఎన్నికల్లో కూడా వారు ఓటు వేయలేకపోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పోస్టల్ ఓటు సదుపాయాన్ని ఉపయోగించుకుని వారు ఓట్ల లెక్కింపు తేదీకి ముందుగానే తమ బ్యాలెట్లను పంపేవారు. కానీ ఇప్పుడు నిర్దేశించిన తేదీల్లో పోస్టల్ ఓటు వెరిఫికేషన్ సెంటర్‌లో మాత్రమే ఓటు వేయాల్సి వుంది. దీనివల్ల దాదాపు 1500 మంది పోలీసు అధికారులు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు.. శుక్రవారం జరిగే రెండో విడత పోలింగ్‌లో కేరళలోని 20 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్‌ను నిర్దిష్ట కేంద్రాల్లో ఏప్రిల్ 22, 23, 24 తేదీల్లో ఉపయోగించుకోవాలని ఎన్నికల సంఘం చెప్పింది. తమకు అప్పగించిన ఎన్నికల విధుల నిమిత్తం వీరందరూ ఇప్పటికే రాష్ట్రం వెలుపలకు వెళ్ళిపోయినందున వీరెవ్వరూ కూడా తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాతనే వీరు తిరిగి వెనక్కి రాగలుగుతారు. ఇందుకు సంబంధించి 'గైర్హాజరైన ఓటర్లకు ముఖ్య విధులను నిర్వర్తించే వ్యక్తుల కేటగిరీలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్'కు సంబంధించి మార్చి 19న భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన 52-2024-ఎస్‌డిఆర్-వాల్యూమ్.1 సర్క్యులర్ అస్పష్టంగా, అసంబద్ధంగా వుందని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ గుర్తించిన కీలకమైన సేవలందించే కేటగిరీలోకి వచ్చే పోలీసు సిబ్బందికి ఇలా ఓటు హక్కును నిరాకరించడమనేది, ఓటు వేసేలా ప్రజలను ప్రోత్సహించే ఎన్నికల కమిషన్ యత్నాల్నకు పూర్తి విరుద్ధమని ఆ లేఖ పేర్కొంది. ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ప్రతి ఓటరు ఓటు వేసేలా చర్యలు తీసుకోవాల్సి వుందన్న విషయాన్ని మీరు అంగీకరించాలి. ఈ నేపథ్యంలో గతంలో వున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని పునరుద్ధరించి, తమ నియోజకవర్గాలకు వెలుపల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఏచూరి ఆ లేఖలో ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ ఓట్లన్నీ కౌంటింగ్ తేదీకి ఒక రోజు ముందుగా అందేలా గడువు పెంచాలని, లేదా వారి హక్కు నిరాకరించబడకుండా ప్రత్యామ్నాయం ఏదైనా చూడాలని కోరారు. కేరళ సిఇఓకు పోలీసులు, అధికారుల సమాఖ్య ఇప్పటికే దీనిపై అభ్యర్ధన లేఖలు అందచేసిందని, వాటిని సిఇఓ ఎన్నికల కమిషన్‌కు పంపారని ఏచూరి తెలిపారు.

#### పశ్చిమ త్రిపురలో ఎన్నికల అవకతవకలు

పశ్చిమ త్రిపుర నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్‌ల్లో పోలైన ఓట్లకు, మొత్తం ఓట్లకు పొంతన లేకపోవడంపై సిపిఎం త్రిపుర రాష్ట్ర కమిటీ కార్యదర్శి జితేంద్ర చౌదరి ఫిర్యాదు చేశారని ఏచూరి తెలిపారు. అలాగే పశ్చిమ త్రిపుర పార్లమెంటరీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్ధిగా పోటీలో వున్న విప్లవ్ కుమార్ దేవ్ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను కూడా జితేంద్ర చౌదరి ఇసి దృష్టికి తీసుకెళ్లారు.. ఆ రెండు ఫిర్యాదుల ప్రతులను ఏచూరి సిఇసికి రాసిన రెండో లేఖతో జతచేశారు. ఈ ఫిర్యాదులను భారత ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఏచూరి కోరారు.

# పిల్లలతో గడపండి ..!



పరీక్షలు అయిపోయాయి. సెలవులు వచ్చేశాయి. పిల్లలకు ఒకటే హుషారు. పెద్దలకు ఏమో బేజారు. ఈ ఎండల్లో పిల్లలను ఎలా కాపాడుకోవాలి? బయటికి పంపించకుండా ఎలా నియంత్రించాలి? వడదెబ్బ కొట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇలా తల్లిదండ్రులు ఒక్కో రకంగా ఆలోచిస్తుంటారు. అయితే వీటన్నింటి మధ్య ఇంకో విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి.




ఒకప్పుడు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపేవారు. పిల్లలు కూడా ప్రతిదీ అమ్మానాన్నతో చర్చించేవారు. స్కూలు నుండి ఇంటికి వచ్చాక స్కూలు విషయాలు అమ్మతో పదే పదే చెప్పి విసిగించిన విషయం ఈకాలం పెద్దలకి చాలామందికి గుర్తు వుండే వుంటుంది. ఆకాశంలో చుక్కలు లెక్కబెడుతూ అమ్మ చేతి గోరుముద్దలు తిన్న జ్ఞాపకాలు ఉండనే ఉంటాయి. సెలవులకు అమ్మమ్మలు, నానమ్మల ఊళ్లు వెళ్లి కొత్త స్నేహాలు పెంచుకున్న అనుభవాలు చాలామందివే. మరి ఈ కాలం పిల్లలకి, అవన్నీ లభిస్తున్నాయా? అసలు వాళ్లు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారా?
ఇప్పుడంతా 'స్మార్ట్' పిల్లల కాలం. వాళ్లకి అరచేతిలో ప్రపంచం కళ్లముందు కనపడుతోంది. గేమ్స్, యాప్‌ల పేరుతో పిల్లలని ఆకర్షించే ఆన్‌లైన్ సెషన్లు కోకొల్లలు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలని వాళ్ల మానాన వాళ్లని వదిలేయకూడదు. మనతో పాటు నడవనివ్వాలి. మాట్లాడనివ్వాలి. నవ్వనివ్వాలి. ఆటలాడుకునే వీలు కల్పించాలి. భావాలను వ్యక్తపరిచే వాతావరణం కల్పించాలి.

ఈ సెలవుల్లో దొరికిన తీరిక సమయం, మళ్లీ ఏడాది గడిస్తే కాని రాదు. పిల్లల్లో గుర్తించిన ఏవేని లోపాలను సరిదిద్దే కాలం ఇదే. కాబట్టి ఈ సమయాన్ని వృధా చేసుకోవద్దు. మొండిగా, పెంకిగా తయారైన పిల్లలను మంచి మాటలతో దారిలోకి తెచ్చుకోవాలి. నయానో భయానో చెప్పడం కాదు.. బెదిరించి, కొట్టి మాట వినేలా చేసుకోవడం కాదు. వాళ్లకి అర్థమయ్యే భాషలో చెప్పాలి.
ముఖ్యంగా ఈ సెలవుల్లో పిల్లలతో గడిపే సమయాన్ని పెంచుకోవాలి. వంటగదిలో వాళ్ల భాగస్వామ్యం పెంచాలి. కూరగాయలు అందించడం, డైనింగ్ టేబుల్‌పై గిన్నెలు సర్దడం వంటి చిన్న చిన్న పనులు అప్పగించాలి. అప్పుడే అమ్మ బాధ్యతలు అర్థమవుతాయి. ఉదయం, సాయంత్రాలు మొక్కలకు నీళ్లు పోయమని చెప్పాలి. ప్రకృతి పాఠాలు నేర్చుకుంటారు. చిన్న చిన్న వ్యాయామాలు నేర్పించాలి. ఆరోగ్యంపై శ్రద్ధ పెడతారు. భోజనం సరిగ్గా చేయని పిల్లలకు వేళకి ఎందుకు భోజనం చేయాలో చెప్పాలి. ప్రతి రోజూ కాలకృత్యాలు తీర్చుకోవడం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంచడానికి ఇది సరైన కాలం.
కొంతమంది పిల్లలకు పెద్దలతో ఎలా వ్యవహరించాలో తెలియదు. అడిగినదానికి సమాధానం చెప్పకపోవడం, ఎవరైనా ఏదైనా ప్రశ్నలు అడిగితే ముడుచుకుపోవడం, గట్టిగా మాట్లాడితే ఏడుపు ముఖం పెట్టడం వంటి లక్షణాలు పిల్లల్లో సాధారణంగా కనిపిస్తాయి. ఇవేమీ పెద్ద విషయాలు కావు. బాల్యం నుండి వాళ్లుపెరిగిన వాతావరణం అలా ప్రవర్తించేలా చేస్తుంది. కాబట్టి ఈ సెలవుల్లో పిల్లలతో కాసేపు సమయం గడిపితే వారిని ఆ భావనల నుండి దూరం చేయవచ్చు.

పిల్లల కోపాన్ని తగ్గించాలన్నా, మొండితనం, పెంకితనం మాన్పించాలన్నా పిల్లలతో ప్రత్యేక సమయం గడిపితే చాలు. వాళ్ల చుట్టూ ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించితే ఈ రకమైన ధోరణుల నుండి పిల్లలను దూరం చేయవచ్చు. పిల్లల్లో కలిగే ప్రతి శారీరక, మానసిక సమస్యలకు పెద్దల ప్రవర్తనే కీలకం. కాబట్టి ఆ సమస్యల నుండి పిల్లలను దూరం చేసే బాధ్యత కూడా పెద్దలదే. దీనికోసం పెద్ద పెద్ద ప్రయోగాలు ఏమీ చేయక్కర్లేదు. పిల్లలతో విలువైన సమయం గడిపితే చాలు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఈ సెలవుల్లో ఎంచక్కా మీ పిల్లలతో ఎంజాయ్ చేసేయండి. పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగే వీలు కల్పించండి.

# వేసవిలో కురుల సంరక్షణ ఇలా

వేసవిలో ఆరోగ్యం, చర్మ సంరక్షణ కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో జుట్టు సంరక్షణకూ



అంతే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ వేడికి వెంట్రుకలు నిర్జీవంగా తయారవుతాయి. సూర్యరశ్మిలోని అల్ట్రావైలెట్ కిరణాల వల్ల జుట్టు పొడిబారి, చివర్లు చిట్లి పోతాయి. వేసవిలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు జుట్టుకు, మాడుకు కొబ్బరి నూనె రాసుకోవాలి. లేదా జుట్టుకోసం ప్రత్యేకంగా సన్‌స్క్రీన్ కండీషనర్లు మార్కెట్లో ఉంటాయి. లోషన్ రాసుకుంటే ఇంటికి రాగానే లేదా రాత్రి పడుకోబోయే ముందు తలస్నానం చేయాలి.

తలస్నానం తరువాత కండీషనర్ వాడకాన్ని అలవాటు చేసుకుంటే మంచిది. తలస్నానానికి చివరగా నిమ్మరసం కలిపిన నీటితో జుట్టును తడపడం వల్ల జుట్టు దృఢంగా మారుతుంది. అయితే పొడి జుట్టు ఉన్నవారు నిమ్మరసానికి బదులుగా కాఫీ డికాషన్ లాంటి కండీషనర్లను వాడాలి. షాంపూ చేసిన ప్రతిసారీ కండీషనర్ చేయడం వల్ల జుట్టు తేమను కోల్పోకుండా, ఒత్తుగా ఉంటుంది.

మూడు కప్పుల మంచినీటిలో రెండు కప్పుల ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి, తలస్నానం పూర్తయ్యాక జుట్టుకు పట్టించాలి. చుండ్రు సమస్య ఉంటే ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకూ బాగా పట్టించాలి.

వేసవిలో కొందరు స్విమ్మింగ్ పూల్స్‌కు వెళ్లడం పరిపాటి. స్విమ్మింగ్ పూల్ నీటిలో క్లోరిన్ కలుపుతారు. ఉప్పు నీరూ ఉండవచ్చు. కాబట్టి స్విమ్మింగ్ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి. లేదా పూల్‌లో దిగడానికి ముందే తలను మంచినీటితో తడుపుకోవాలి. జట్టు తగినంత నీరు పీల్చుకున్న తరువాత ఉప్పు నీటిని లేదా క్లోరిన్ నీటిని పీల్చుకోదు. స్విమ్మింగ్ తరువాత శుభ్రంగా తలస్నానం చేయాలి.
%-% వేసవిలో రసాయనాలు ఎక్కువగా ఉన్న షాంపూలు, హెయిర్ డ్రయ్యర్, హెయిర్ స్ప్రేలు వాడకపోవడం మంచిది.

చెమట వల్ల చుండ్రు సమస్య అధికమవుతుంది. కొబ్బరి నూనెను లేదా, ఇతర హెయిర్ ఆయిల్‌ను గోరువెచ్చగా జుట్టుకు పట్టించి, మర్దనా చేసి టవల్‌ను గట్టిగా చుట్టాలి. తర్వాత షాంపూ చేయాలి. చెమట నుంచి జుట్టును రక్షించేందుకు రెండు రోజులకొకసారి షాంపూతో తలస్నానం చేయాలి.
%-% కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు, సలాడ్లను తరచూ తీసుకుంటుండాలి. ఇవి చర్మం, జుట్టు పొడిబారకుండా నిగారింపు సంతరించుకునేలా చేస్తాయి. శరీరంలోని మలినాలు చెమట రూపంలో బయటకు పోతాయి కాబట్టి ఎక్కువ నీరు తీసుకోవడం చాలా మంచిది.

సినీ వాయిస్ CINEMA



# కొత్త రిలీజ్ డేట్‌తో 'లవ్ మీ'

ఆశిష్ హీరోగా, వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా వస్తున్న 'లవ్ మీ' చిత్రం విడుదల వాయిదా పడింది. అరుణ్ భీమవరపు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమాని విడుదల చేయబోతున్నట్లుగా గతంలో మేకర్స్ ప్రకటించారు. అయితే, ఆ తేదీని మార్చి, మే 25న ఈ సినిమా విడుదల కాబోతుందని మేకర్స్ ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



# శబరి' అందరికీ నచ్చుతుంది!

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' చిత్రం మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ తెలుగు మీడియాతో ముచ్చటించారు. 'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షఉటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది. ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ' అని చిత్ర విశేషాలు చెప్పారు.



# మే 1న 'పుష్ప 2' సాంగ్

%ప్రస్తుతం 'పుష్ప 2 : ది రూల్' చిత్రం నిర్మాణంలో ఉంది. తాజాగా ఈ చిత్రం నుంచి కొత్త అప్‌డేట్ వచ్చింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ చిత్ర పాటల్లోంచి మొదటి లిరికల్ వీడియో సాంగ్‌ను మే 1న విడుదల చేస్తున్నట్లుగా చిత్రబృందం ప్రకటించింది. దీనికి సంబంధించిన 20 సెకండ్ల ప్రోమోను బుధవారం మేకర్స్ విడుదల చేశారు. 'పుష్ప పుష్ప పుష్ప పుష్పరాజ్..' అంటూ ఈ పాట నడిచింది. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ఇదివరకే ప్రకటించింది.44



# చందమామ సమ్మర్ హీట్..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చందమామ మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ తక్కువ టైంలోనే ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకుంది. %ఇక తన అందం, అభినయంతో ఈ బ్యూటీ అతి తక్కువ సమయంలోనే వరుస సినిమా ఆఫర్స్‌ను సొంతం చేసుకుంది. ఒక్క టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలోను పలు చిత్రాల్లో ఆడి పాడి తన నటనతో మెప్పించింది. అయితే.. తాజాగా వైట్ డ్రెస్ లో మెరిసింది కాజల్ అగర్వాల్. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి

క్రీడా వాయిస్



# ఉత్కంఠ పోరులో ఢిల్లీదే విజయం

ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ పోరాడినా ఫలితం లేకపోయింది. ఆఖరి బంతికి అయిదు పరుగులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఉత్కంఠ పోరులో ఢిల్లీ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా, అంతకుముందు భారీ లక్ష్య చేధనలో బరిలోకి దిగిన గుజరాత్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ (6) ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన వృద్ధిమాన్ సాహా(39)తో కలిసి సాయి సుదర్శన్(50) దూకుడుగా ఆడాడు. అయితే 10వ ఓవర్‌లో నాలుగో బంతికి సాహా ఔటయినప్పటికీ.. సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన అజ్మతుల్లా ఒమర్జాయ్ (1) వెంటనే ఔటయ్యాడు.. ఇలా మొత్తం ఎనిమిది వికెట్లు నష్టపోయిన గుజరాత్ విజయం చేరువలోకి వచ్చి ఓటమిచెందింది.

# భారత ఫుట్‌బాల్ ఆటగాళ్లకు శిక్షణ



భువనేశ్వర్: ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫైయర్స్ రెండోరౌండ్‌లో పోరుకు భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ల బృందం సిద్ధమౌతోంది. కువైట్‌తో మే 10న జరిగే కీలక పోరుకు ముందుకు భువనేశ్వర్‌లో ఆటగాళ్లు నాలుగు వారాల శిక్షణలో నిమగమయ్యారు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఎఐఎఫ్ఎఫ్) బుధవారం ట్విటర్(ఎక్స్)లో ఆటగాళ్ల ఫొటోను పోస్ట్ చేసింది. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగే గ్రూప్ దశ చివరి మ్యాచ్ ఆడి తన తర్వాత ఆటగాళ్ల బృందం కోల్‌కతాకు బయల్దేరి వెళ్లనుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ అనూహ్యంగా 1–2గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. కోచ్ ఇగోర్ స్టిమాక్, కెప్టెన్‌గా సునీల్ ఛెత్రీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. గ్రూప్ దశలో భారత్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రెండోరౌండ్‌కు అర్హత సాధించింది. గ్రూప్ దశలో నాల్గోస్థానంలో కువైట్‌పై భారత్ గెలుపొందితే గ్రూప్ టాపర్ ఖతార్‌తో తలపడాల్సి ఉంటుంది.



# సచిన్‌కు బీసీసీఐ స్పెషల్ బర్త్‌డే విషెస్



మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నేడు 51వ బర్త్‌డే జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ సచిన్‌కు ఎక్స్ వేదిగా స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపింది. సచిన్ తన 24 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో ఆడిన 664 అంతర్జాతీయ మ్యాచులు, ఆ మ్యాచుల్లో చేసిన 34,357 పరుగులు, పార్ట్‌టైమ్ బౌలర్‌గా తీసిన 201 వికెట్లతో పాటు 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన విషయాన్ని ప్రస్తావిస్తూ క్రికెట్ బోర్డు సచిన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపింది. అలాగే అన్ని ఫార్మాట్లలో కలిపి 100 శతకాలు బాదిన ఏకైక క్రికెటర్ అని పేర్కొంది. క్రికెట్ లెజెండ్‌కు ఇవే మా పుట్టినరోజు శుభాకాంక్షలు అని ట్వీట్ చేసింది.

# చైర్మన్‌గా నర్సింగ్ యాదవ్

### డబ్ల్యుఎఫ్ఐ అథ్లెట్స్ కమిషన్‌కు ఏడుగురు సభ్యులతో నూతన కమిటీ

న్యూఢిల్లీ: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) అథ్లెట్స్ కమిషన్ ఛైర్మన్‌గా కామన్వెల్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన మాజీ రెజ్లర్ నర్సింగ్ యాదవ్ ఎన్నికయ్యాడు. ఏడు స్థానాలకు ఎనిమిది అభ్యర్థులు బరిలో నిలువగా.. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఏడుగురు సభ్యులు ఎన్నికయ్యారు. సాహిల్(ఢిల్లీ), ఎఎస్ స్మిత(కేరళ), భారతీ భాఘే(యుపి), ఖుషఉ్ప ఎస్ పవార్(గుజరాత్), నిక్కి(హర్యానా), శ్వేతా దూబే(బెంగాల్) కమిషన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడుగురు సభ్యుల కమిటీ ఛైర్మన్‌గా నర్సింగ్ యాదవ్‌ను ఎన్నుకుంది. ప్రతి ఫెడరేషన్‌లోనూ ఓ క్రీడాకారుడు తప్పనిసరిగా ఉండాలని గవర్నింగ్ బాడీ గతంలో నిబంధన విధించడంతో నర్సింగ్ యాదవ్ ఎన్నికల బరిలో నిలిచారు. నర్సింగ్ యాదవ్ 2016 రియో ఒలింపిక్స్‌కు ముందు గాయం కారణంగా క్వాలిఫికేషన్ పోటీలకు దూరం కాగా.. డబ్ల్యుఎఫ్ఐ అతడ్ని నేరుగా ఆ ఒలింపిక్స్‌కు ఎంపిక చేసింది. దీంతో స్టార్ రెజ్లర్ సుశీల్ కుమార్ అప్పట్లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఆ అప్పీల్‌ను తిరస్కరించడంతో రియో ఒలింపిక్స్‌లో పాల్గన్నాడు. ఆ తర్వాత డోప్‌టెస్ట్ పట్టుబడినా జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ(నాడా) క్లియరెన్స్ ఇచ్చింది. అయినా అంతర్జాతీయ డోపిక్ నిరోధక మండలి(వాడా) నర్సింగ్ యాదవ్‌పై నాలుగేళ్ల నిషేధం విధించింది. 2020తో అతనిపై విధించిన నిషేధం ఎత్తివేశారు.



విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైంవాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com